NO. REGD. M. 3152 వెల 2 అణాలు ESTD 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT, NELLORE

సంపుటి — 24
సంచిక — 22
★
30—5—52
శుక్రవారం

సంస్థాపక ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

వేసకువేలు పశువుల దుర్మరణం

సన్నజీవాల చావులు కొన్నిలక్షలుంటాయని అంచనా

నెల్లూరుజిల్లాలో తుపాను భీభత్సం

మొన్న 21, 22, 23 తేదులలో నెల్లూరు, రాయలసీమజిల్లాలలో సంభవించిన తుఫాను పశుసంపదపాలిటి మృత్యుదేవతగా పరిణమించింది. మనుషులనష్టం - ఆస్తినష్టం చెప్పుకో దగినవికాకపోయినా పశువులు, గొర్రెలు, మేకలు వగైరా సన్నజీవాలు వేలు, లక్షలు దుర్మరణం పాలైనవి. కొన్నికొన్నిచోట్ల వాటి కళేబరాలను ఎత్తివేయుటకు సాధ్యంగాక దుర్గంధభూయిష్టంగా వున్నదట. ఈ తుఫానువల్ల ఇంతనష్టం సంభవించినా, జిల్లాలో నీటికరువు సమస్య తీరింది. రైతులు వ్యవసాయపనుల కుపక్రమిస్తున్నారు. నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు ఈ పశునష్టాన్ని గూర్చి మాకు అందినవార్తలను దిగువ ప్రకటిస్తున్నాం. ఎక్కడెక్కడ ఎంతెంత పశునష్టంజరిగింది, వాటి ఖరీదు వివరంగా మాకుపంపితే ప్రకటిస్తాము.

ఉదయగిరితాలూకాలో పదిహేనులక్షల నష్టం

21 తేది సాయంకాలంనుండి 23 రాత్రివరకు గాలి, వాన తీవ్రంగావీచినవి. 15 లక్షలకు పైగా నష్టముంటుంది. చెరువులు, కుంటలు నిండినవి. నందిపాడు, రామానాయుడుపల్లె, భీమవరం, తిమ్మాయపాలెం వగైరా చెరువులు తెగిపోయినవి. పశువులనష్టం చెప్పటకులేదు. పశువులు, సన్నజీవాలు ఇరవైవేలకుపైగా చచ్చి వుంటాయి. చాలఇళ్లు, గుడిసెలుకూడా పడిపోయాయి. ఈ తుపాను భీభత్సము తాలూకాకు పదిహేనులక్షలకుపైగా నష్టముంటుందని అంచనా వేయబడుతున్నది. ప్రభుత్వం

చెరువులు తెగిపోయ్యాయి. తెగిపోయిన చెరువులక్రింద మాగాణి 500 ఎకరాలు చెడిపోయింది.

—యం. కాశిరాజు.

రెడ్డిపాళెం, నిడుగుర్తిలలో వెయ్యి పశువులచావు

సూదూరుపేట తాలూకా రెడ్డిపాళెం, నిడిగుర్తి గ్రామాలలో మొన్నటివర్షానికి వెయ్యి పశువులు నిలువునా చచ్చాయి. ఇందులో ఆవులు, ఎద్దులు ఎక్కువ. బర్రెలుకూడా చాలనష్టమయ్యాయి. గొర్రెలు 2, 3 మందలు పోయ్యాయి. చుట్టూ వున్నపొలాలలో నీళ్లువున్నందున చచ్చిన వాటిని దూరంగా తీసికెళ్లేదానికి కూడా సాధ్యంగాలేదు. నిడుగుర్తిలో డాక్టరు యిల్లుకూడా పడిపోయినది. చుట్టూనీళ్లు, రాకపోకలకుకూడా చాల యిబ్బందిగావుంది.

—బి. వి. రమణయ్య.

చల్లకొల్వ ప్రవాహంలో కర్లపూడి దుస్థితి

21 తేది వర్షాలకు చల్లకాల్వ ప్రవాహం ఎక్కువై మా గ్రామంపై బడింది. రెండవ

కొన్ని చెరువులుతెగిపొయ్యాయి

మామిడిపంట మట్టిపాలైంది!

కారుకుచెందిన సుమారు 150 పుట్ల ధాన్యం; నీళ్లు ఇండ్లలోకికూడా ఎగబాకినందున రాగులు, మిరపకాయలు, ధాన్యం నష్టమైపోయింది. 300 పశువులు, మేక గొర్రెలు 500 చచ్చాయి.

మా గ్రామానికి పాలెకట్టలు లేనందువల్ల తరచు ఇలాటి విపరీతాలకు గ్రామం గురిగాక

సహాయంగావించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

—దువ్వూరు రామలింగారెడ్డి

నెలరోజుల్లో కంట్రోళ్ళు రద్దు

అధికోత్పత్తి రాష్ట్రాలలో ఆహార ధాన్యాలపై కంట్రోలు తొలగింపబడగలదని, యీ విషయమై తీవ్రముగ ఆలోచిస్తున్నానని కేంద్ర ఆహారమంత్రి రఫీ అహమ్మద్‌కిద్వాయ్ బొంబాయిలో ఒక ప్రకటన చేశారు. ఇస్త్రీలలో, విదేశీ ధాన్యాలకిచ్చే సబ్సిడీతొలగింపు కారణముగా పెరిగిన ఆహారపదార్థాల ధర తగ్గింపు విషయము గూడ ప్రభుత్వం జాగ్రత్తగ ఆలోచిస్తున్నదని - నూతన ఆహార విధానం రూపించుటకు ఒక మాసం వ్యవధికావలసి యుండుననీ గూడ ఆయనఅన్నాడు.

సూళ్లూరుపేటలో నష్టం: సబ్‌కలెక్టరు పరిశీలన

22, 23 తేదులలో సంభవించిన గాలివాన, 1927 తుపానును జ్ఞప్తికితెచ్చింది. సూళ్లూరుపేట పరిసర గ్రామాలలో 4, 5 వేల పశువులు, 7, 8 వేల సన్నజీవాలు గాలికి ఎక్కడికక్కడ

అక్కడచచ్చాయి. పెద్ద రైతులుగాని, సన్న రైతులుగాని ఈ నష్టాన్నుండి 5, 6 సంవత్సరాలు కోలుకోవడం కష్టం. తాలూకాకు ఈ విపత్తు సంభవించినప్పుడు, జమాబంది కార్యక్రమాల్లో ఇచ్చటే వుంటున్న సూదూరు సబ్‌కలెక్టరు అంతా తిరిగి చూచి, రైతాంగానికి కలిగిన నష్టాన్ని స్వయంగా తెలుసుకొన్నారు. 23, 24 తేదులలో వెయ్యిమంది పేదసాదలకు అన్నదానంగూడా చేయించారు. కాలపరిస్థితి చక్కబడువరకు గంజికేంద్రములు వెంటనే అవసరం. ఇప్పుడు దినము 1-కి సుమారు 150 మంది పెద్దలు, పిన్నలు ఈ గంజికేంద్రంవల్ల బ్రతుకుతున్నారు.

—యాగంటి రామలింగం.

•• •• ••

గ్రద్దగుంటలో 350 ఆవులు వగైరా తెల్ల పశువులు చచ్చిపోయ్యాయి. ఇందులో ఒక్క చిల్లకూరు నారాయణరెడ్డిగారికే 150 ఆవులు, 30 బర్రెలు, 70 గొర్రెలు చచ్చాయి.

•• •• ••

కోటపోలూరులో 300 పశువులకుమించి చచ్చినట్లు తెలుస్తున్నది. ఇందులో తనమాల రమణారెడ్డి ఒక్కడివి దాదాపు 80 పశువులున్నవట.

•• •• ••

కాజులూరులో 200, పిల్లాపాళెం 100, పులింద్రులలో నూటికిమించి పశువులు చచ్చిపోయినట్లు వార్తలొచ్చాయి.

నెల్లూరు తాలూకా

నెల్లూరు తాలూకాలోకూడా పశువుల నష్టం విపరీతంగావుంది. ఇందుకూరుపేట ఫిర్కాలో నాదాపు 1500 లకు పైగా చచ్చాయి. ఇందులో ఆవులు, కోడెదూడలు ఎక్కువట. ఈ ఫిర్కాలో మామిడిపంట సర్వ

● కొరవ 5-వ పేజీలో

జిల్లా మెట్టతాలూకాలకు మంచినీటిసమస్య తీరిపోయింది

అన్నివిధాలా రైతాంగానికి సహాయపడవలెను.

— పల్లెకొండ పీలయ్య.

శ్రీ తారాంపురంలో 3000 పశువులు, సన్నజీవాలనష్టం

మొన్న 21 తేది కురిసినవర్షం, వీచినగాలి, క్షామంతో కృంగిపోతున్న ప్రజానీకాన్ని శీకటిముందా దెబ్బతీసింది. పది దుక్కులవర్షం కురిసింది. ఇప్పటికి తేలినదానినిబట్టి ఈగ్రామంలో 3500 గొర్రెలు, 400 మేకలు, 200 బర్రెలు, 150 ఆవులు, 80 దున్నపోతులు చచ్చాయి. ఈ గ్రామం మజరా పోడు, గుండుపల్లె, నాగులపల్లె

లపిస్తున్నది! ఇదివరలో మలుసార్లు రివిన్యూ ఇన్స్పెక్టరు మొదలు, కలెక్టరువరకు మాగ్రామ ఇబ్బందిని స్వయంగా చూపించాము. కాని ఏమిఫలితం కనపడలేదు. జమీందారీగ్రామంగా వున్నప్పుడు సంవత్సరానికొక్కసారైనా మంచిచెడ్డలు విచారించేవారు. కాని ప్రభుత్వం క్రిందకొచ్చినతర్వాత, ధాన్యసేకరణనిమిత్తం తప్ప మరేపనికి పట్టించుకోవడంలేదు. ఇక ఎవరికి చెప్పి మా బాధ చెప్పుకోవాలి? మా శాసనసభ్యులైనా శ్రద్ధవహించడం వల్ల కాలువలు పాల్గట్టలుపోయింది, మా గ్రామానికి శాశ్వత

ధర తగ్గింపు: ధాన్యానికికాదు

ఎక్కువపంటకు అవసరమైన ఎముకల పొడి ధర తగ్గించాము. ఎడకారు కేసరి పైగిరా సైర్లకు వలె సహాయకారి.

~~28-0-0~~

తగ్గింపుధర-224 పౌన్లు బస్తా 1-కి (గోదాములోడింగ్) 25-0-0

[నెల్లూరుటాక్సు ప్రత్యేకం]

దిఅంధ్రా బోన్‌మీల్ ఫెర్టిలైజర్ కో.,

కొవ్వూరు R. S. & (P. O.)

బల్గేరియా పార్లమెంటులో 'కొయవ్ చిత్రవధ'!

బల్గేరియా కిసాన్ పార్టీ నాయకుడు పెట్కోవ్ తో కుట్ర పన్నుతున్నాడని, ఆకుట్రకు తోడ్పడుతున్నాడని కొయవ్ ను అరెస్టుచేసి, మిలిటరీ జైలులో పెట్టింది తిమిట్రాఫ్ ప్రభుత్వం. ప్రభుత్వం (ప్రాసిక్యూటర్) కు అనుకూలమైన సాక్ష్యం యివ్వవలసిందిగా జైలులో కొయవ్ ను ఏవిధంగా నిర్బంధించింది, కుట్రలో పాల్గొన్నట్లు నేరాన్ని అంగీకరించవలసిందిగా ఏవిధంగా అమానుష దౌర్జన్యాలు చేసిందీ చూస్తే అది నాగరిక ప్రపంచంలో - అందులో ప్రజా-స్వామికం, ప్రజాస్వాతంత్ర్యం వెల్లివిరిసే యీ 20 వ శతాబ్దంలో - జరిగేపనేనా? అనిపిస్తుంది. కమ్యూనిస్టు దేశాలలోని ప్రజాకోర్టులయెదుట ముద్దాయిలు తమ నేరాలను అంగీకరించుటలో గల అంతర్యమంతా బయటపడుతుంది.

అనుమానంపై ముందు ఒక వ్యక్తిని అరెస్టుచేసి, జైలులో పెట్టి, అతనిపై మోపబడిన అభియోగమును అతనిచే అంగీకరింపచేయుటకు యీ సోవియట్ ప్రజారాజ్యాలలో జరుగు తంతును గురించి 'కొయవ్' వ్యాసఖండం యిది!

త్రివిధహింస!

జైలులో ముందు ఆరోపింపబడిన అభియోగములేమిటో వివరించి, ఆ అభియోగాలను నిరూపించే సాక్ష్యాధారముల సంగీకరించమంటారు. ఈవిధంగా 'ముద్దాయి'లచే నేరములనొప్పించుటలో ముఖ్యముగ మూడు పద్ధతులవలంభిస్తారు. ఒకటి శారీరకంగా హింసించటం, రెండవది ఆహారం యివ్వకపోవటం; మూడవది కడకు మంచినీళ్లయినాలేక మాడ్చటం. జైలులోనివ్యక్తిని శారీరకంగా చిత్రవధ చేయుటయేగాక, మానసికంగాకూడ వారిని చిత్రవధచేస్తారు జైలులో. నేరారోపణ అంగీకరించకపోతే జైలులోనుంటున్న ఆప్తులైనవారిని అరెస్టుచేస్తామనీ, చిత్రవధ చేస్తామనీ భయపెట్టి, బెదిరించుతారు. ఇదివింటుంటే మధ్యయుగంనాటి నిరంకుశరాజుల నిరంకుశాలు స్ఫురణకు వస్తాయి.

బల్గేరియా జైళ్లలో 'కొయవ్' అనుభవించిన దుర్భరబాధలన్నిటిని గురించి కొయవ్ వ్రాసిన లేఖ 1946 నవంబరు 29 తేదిన బల్గేరియా పార్లమెంటులోనే, అప్పటికింకా బయటనున్న 'పెట్కోవ్' చదివాడు. ఆ లేఖ సారాంశం యిది.

> ### తొలిమాట
> మిస్టర్ కొయవ్ 1946.లో పాదర్లాండ్ ఫ్రంటు (పిత్రుదేశసంఘటన) ప్రభుత్వకాలంలో పార్లమెంటుకు బల్గేరియా కిసాన్ పార్టీ ప్రతినిధిగా యెన్నికయ్యాడు. బల్గేరియా ప్రభుత్వ ఆర్థికశాఖ ఉపమంత్రిగా కొంతకాలం పనిచేశాడు. క్రమంగా పాదర్లాండ్ ఫ్రంటులోని ఒక్కొక్క పార్టీనీ దిగమ్రింగి అధికారాన్నంతా కమ్యూనిస్టు డిమిట్రోవ్ హస్తగతంచేసుకున్నమీదట, తమతో అనేక విషయాలలో యేకీభవిస్తూవచ్చిన కొయవ్ నే యే విధముగా చిత్రవధచేసిందీ యీ ఉదంతం తెల్పుతుంది. జైలునుంచి విడుదలయ్యి, జైలుదెబ్బలనుండి కోలుకొంటూ, వైద్యచికిత్స పొందుతూన్న కోయవ్ వ్రాసిపంపిన యీ లిఖితపూర్వక స్టేటుమెంటును ఆ పార్టీనాయకుడు మిస్టర్ 'పెట్కోవ్' చదివాడు 29-11-46 తేదిన పార్లమెంటులో.

విద్రోహి ఐయిన జీవచ్ఛవంపై కొరడాదెబ్బలు!

ఈసారి యింకా కఠినతర పద్ధతులు ప్రారంభమైనాయి. నా చేతులు వెనక్కువిరిచి కట్టారు. నోరు మెదపడానికివీలులేకుండా గుడ్డలుకుక్కి నోరుమూసారు. రెండు గంటలపాటు, కొరడాతో నా కాళ్లమీద ఒకటే బాదటం! దెబ్బలు కొట్టుటకూడ, మళ్లీ పాత ప్రశ్నలే-వెయ్యటం! ఈవిధంగా వరుసగా తిరిగి నాల్గురాత్రుల్లు జరిగింది. ఆ కడపటిరాత్రి పోలీసు యిన్ స్పెక్టర్లు, పైఉద్యోగులు,

మధ్యయుగపు నీచ నిరంకుశ రాజుల రాక్షసత్వాన్ని మరపించే కమ్యూనిజం!

వింతారోపణలు!

"నన్ను అరెస్టుచేసి రెండురోజులు ఒక చిన్న చీకటి కొట్లో పడవేశారు. ఆ రెండురోజులు నాకు యేవిధమైన ఆహారము యివ్వలేదు. మూడవరోజు నన్ను ప్రధాన పోలీసు వుద్యోగి (Chief of state security) కార్యాలయానికి తీసుకువెళ్ళారు. అక్కడ నాపైమోపబడిన అభియోగాలు నాకు వినిపించారు. అవి: 1945 లో లండన్ లోని రేవుపట్టణంలో రహస్యశక్తిని తగులబెట్టాలనీ, వాళ్ళెవ్, స్టాలిన్ దేవ్ అనే యిరువురు సైనికాధికారులుం ప్లానుచేసిన కుట్రను నడుపుటలో భాగస్థుడననీనాపై నేరము లారోపింపబడినాయి. పిమ్మట కుట్రలోపాల్గొని, సంబంధించిన ప్రశ్నలువేసి, సమాధానాలు రాబట్టటానికే!

నిద్రాహారములేక నిలువుకాళ్ళజీవితం

నన్ను ప్రశ్నించే పోలీసు వుద్యోగులుమాత్రం మూడుగంటలకొకొక్కరుగా వంతులవారీగా మారుతూ మొత్తం ముప్పయ్యేడుగురువుండి నా యెదుట కుర్చీలో చతికిలబడి ప్రశ్నావర్షం ప్రారంభించారు.

ఒక సర్గోపిక

- **తొంభైరోజుల కారాగారక్లేశం!**
- **123 గంటల నిలువుకాళ్ల కొలువు!!**
- **ఆకలి దప్పుల కల్లాడ్పు, ఆక్రందన!!!**
- **పెడరెక్కలు విరచి కొరడాదెబ్బలు!!!!**

తమ తప్పిదాలను అంగీకరించినారన్న వుద్యోగులు, తమయొక్క నేరమును, ఆనేరములో నాకుగల భాగమును, వివరిస్తూ యిచ్చిన స్టేటుమెంట్లు చదివి వినిపించారు.

ఇదైనపిమ్మట, నన్ను ఏవిధంగాను ప్రశ్నించక, వెంటనే తిరిగి నా చీకటికొట్లోకి తీసుకువెళ్లి నన్ను అక్కడ పడేశారు. ఇకపైయొక్క రోజులవరకు నన్ను యెవ్వరూ యేమీప్రశ్నించలేదు.

ఆకలిదప్పులతో కృశింపు!

నాఅంతటం నేనే కృంగి, కృశించిపోయే (Ripen) పరిస్థితి కల్పించారు. కడుపునిండా అన్నంపెట్టలేదు. రోజుకు ఒక రొట్టె, కాసిన మంచినీళ్లు...యివే నాకిచ్చే ఆహారం.

ఈవిధంగా 21 రోజులు ఆకలిదప్పులకల్లాడ్చి 22 రోజు (శనివారం) ఉదయం 8 గంటలకు పదిరోజులంతస్థు మేడమీదకు అమెట్లన్ని నడిపించుకపోయారు. యెందుకంటే, "నేరాని"కి

నాకు అన్నం తినటానికిగాని, కడకు మంచినీళ్ళు త్రాగటానికిగాని విరామంఅనేది యివ్వకుండా ఒకటే ప్రశ్నాఆవర్షం కురిపించారు. రాత్రి అనక, పగలనక, ఆకలిఅనక, దప్పయనక మొత్తం 123 గంటలు. ఐదు పగళ్లు, ఐదురాత్రుళ్ళు (ప్రశ్నించటం పూర్తయింది. మరుచటి గురువారంవుదయం 11 గంటలకు) నిద్రాహారాలులేకుండా వారి యెదుట చేతులుకట్టుకొని నిలువుకాళ్ళమీద నిలబెట్టారు. ఇంతేగాక, నావేతికి సంకెళ్లు గూడ వేశారు. చేరువనున్న గోడకు ఆనుకొని నిల్చోటానికిగాని, ఎదుటవున్న బల్లపై చేతులానటానికిగాని లేదన్నారు.

ప్రతిప్రాశ్నికుడు ఒకొకటే రకంప్రశ్న వేస్తాడు. యీ విధంగా 37 గురు ఐదురోజులుఅదేపనిగా మార్చి మార్చి ఒకేప్రశ్న వేయుటంవల్ల, వాళ్ళు నన్ను అడిగిన ప్రశ్నలన్నీ నాకు కంఠస్థమై పోయాయి!

మొదటి నాల్గురోజులలో నే నావనిఅయిపోయింది. ఉపవాస మహాత్మ్యపు మొదటిరోజు రెండవరోజునుంచి ఆకలి అయితే చచ్చిపోయిందికాని, దప్పికనివారణాన బట్రితిరిగిపోయింది! ఐదోరోజున స్పృహతప్పిపడిపోయినా. నన్ను తీసుకువెళ్లి నాచీకటికొట్లో పడేశారు. అంతటితో ప్రశ్నావర్షం పూర్తయిందనుకుంటారేమో! లేదు. 12 గంటలైనతర్వాత తిరిగి నాకు స్పృహరావటంతో మళ్లీ ప్రశ్నావర్షంప్రారంభం - అప్పటికప్పుడే. ఆ రాత్రిపూట 11 గంటల తిరిగి ఐదో అంతస్థు మేడ యెక్కుతున్నాను.

> విఖ్యాత పత్రికా రచయిత జాకగంథర్ 'తెరచాటు భాగోతం' అనే గ్రంథాన్ని, సోవియట్ ఇనుపతెరలోని రాజ్యాలన్ని స్వయంగా తిరిగి వ్రాశాడు. అది చదువుతుంటే, యీనాటి యిట్టాగెస్టా ఐరులు, అందులోనించి యీవ్యాసభాగం పాఠకుల కందివ్వాలనిపించింది. సమస్తే.
>
> —కోలనార్.

సోఫియా (బల్గేరియా ముఖ్యపట్టణం) ప్రధాన పోలీసు అధికారి అందరూ కూడవచ్చారు. కథంతా పూర్తయింది. పిమ్మట తిరిగి నా చీకటి కొట్లో నన్ను పడవేసిపోయారు. ఈవిధంగా 90 రోజులు జైలు నరకం అనుభవించినపిమ్మట నవంబర్ 4 తేది రాత్రి గం 10.30 లకు విడుదలచేసేశారు. అధికారముతంగా నాపైమోపబడిన ఆరోపణలుమాత్రం నాకు నోటీసు రూపంలో జారీచెయ్యనేలేదు"

స్వీకారము

సంక్షిప్త వాత్స్యాయన కామసూత్రాలు

కాకులపాటి వరప్రసాదు 16" వారిచే క్రమబద్ధీకరించబడిన వైద్యశాస్త్రం మా కార్యాలయమునుంచేరింది. ఇది డెమ్మీ 1/16 సైజు 68 పుటలతో పాకెట్ బుక్కుగా తయారు చేయబడింది. సూత్రాల అభిప్రాయం తెలుగులో సంక్షేపంగా వచనరూపంలో రచించబడింది. ఈ పుస్తకం వివాహితులకు, పండితులకు, సమాజ శోధకులకుమాత్రం విక్రయించబడును. వెల ఒక్కరూపాయమాత్రం.

* * *

పేదపడుచు

శ్రీ కీశంగాలా వెంకటేశ్వరరావుగారిచే రచించబడ్డ సాంఘిక నాటకం. విజయ పబ్లికేషన్స్, విజయవాడవారి ప్రచురణ. వెల 1-8-0.

* * *

జాజిమల్లి

నారాయణరావు, హిమబిందు - రుస్తుం ఇత్యాది రసవత్తర నవలలను తెనుగుపాఠకులకందించిన శ్రీ అడవి బాపిరాజుగారి క్రొత్త నవల 'జాజిమల్లి' క్రౌన్ సైజులో, 148 పుటలుగల నవల. 'ఆంధ్రమహిళ' 14, ద్వారక, మైలాపూరు - మద్రాసు 4 వారి ప్రచురణ. వెల రు 1-8-0 లు.

స్థాపితము 1920

కుష్ఠు - బొల్లి

సుఖరోగాది చికిత్సానిపుణులు

[illegible]

రెడ్డి & కో., [రిజిష్టర్డు.]

H.O. గోపాలపురం-(తూర్పుగోదావరిజిల్లా)

(వయా—[illegible])

బ్రాంచి:- కావలివీధి—నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్కా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోన్ నె 85254 నం.

బ్రాంచి:- 7, సారంగపాణి కోవిలతూర్పువీధి - కుంభకోణము.

☞ అన్ని మందులషాపులలోను దొరుకును

ప్రధాని నెహ్రూపట్ల బొంబాయిప్రజల అసంతృప్తి

గాడ్గిల్ ను త్రోసివేయడంతో మహారాష్ట్రుల కినుక!

—x—

"అవు వండీ" అని మనము తెలుగుభాషలో మరొకరినావమానపరచటానికి ఉపయోగించేటప్పుడు చెప్పుతాము. దానినే హిందీలో "హాఁజీ" అంటారు. మహ్మదలీ జిన్నాయొక్క శిష్యులైన ముసల్మానులను ముసల్మానులు "హాఁజీ" అని వ్యవహరిస్తారు.

కాని ఈ అయిదేండ్లలో "హాఁజీ" పదము ముసల్మానులలో ప్రచారం తగ్గింది. హిందువులలో హెచ్చింది. ఈ పెల ఈ రెండుముక్కలు చాల ప్రచారంలో వున్నవి కేరళమంతటా.

మద్రాసులో, ఆంధ్రమండలాలలో ఈ పదం వున్నట్లు కన్పించదు. ఎన్నికలలో కాంగ్రెసు గెలిచి ఆంధ్రులలో అపకీర్తి పొందిన సజ్జనులనే తన మంత్రిమండలికి రాజాజీ ఏరించెను. ఆంధ్రమంత్రులు హాఁజీమండలివారుగారని స్పష్టముగ చెప్పవచ్చును.

ఇంతేనేల? క్రమశిక్షణకులోబడి "వత్తిమండీ" "అవునండీ" అని పలుకుటకు మనమే నేర్చుకొనియుండినయెడల ఆంధ్రులలో బహు నాయకత్వము, అనైక్యము వుండేనిగావు. మనకు ప్రత్యేకరాష్ట్రము ఎప్పుడోవచ్చేది. మన విశ్వవిద్యాలయము ఇంకా ప్రతిష్ఠపొంది యుండేది. అన్ని ఆంధ్రమండలాలను కలుపుకొని ఆంధ్రేతర ప్రాంతాలలోవుండే ఆంధ్ర సంఘాలుగూడా బలవత్తరములుగవుండేవి. కనుక ఆంధ్రులు "హాఁజీ"లు కావాలని ఇప్పట్లో. అందుచేత ఆంధ్రమంత్రివర్గనిర్ణయముపై నిరోధకులైన మన అయిదుగురు మంత్రులుగాని వారిని వరించిన రాజాజీనిగాని విమర్శించుటకు వీలులేదు.

పానుగల్లు, మునుస్వామినాయుడు గార్ల మంత్రివర్గముల పిమ్మట ఎంతో కాలమునకు పూర్వపద్ధ కాంగ్రెసుమంత్రివర్గములలోనుండిన మన ఆంధ్రమంత్రులందరునుగూడ సమర్థులేనని యెవరును చెప్పరు. ఆ సమర్థత, తెలుగు పెద్దల, ఆంధ్రరాష్ట్రము పెద్దల అభిమానము చాలవరకు పానుగల్లు, మునుస్వామినాయుడు గార్లతోనే పోయినదని చాలమంది నేటికిని అనుకొనుచుండుటలో ఆశ్చర్యములేదు.

మన బొంబాయిలో కాంగ్రెసుకు విజయం కల్గటానికి ముఖ్యకారణమేమి? ముఖ్యమంత్రి ఖేర్ గారును ఆతని సహచరులును అప్పుడు ఒకేతాటన నడిచేవారు. అసెంబ్లీలో ప్రతిపక్షవర్గమువారికి సమాధానములు చెప్పవలెనన మద్రాసులోని టి. పి. రామస్వామిగారివలె గాని కుమారస్వామిరాజాగారివలెగాని ఖేరు గారు కోపపడి చెప్పేవారుకారు. ప్రతిపక్షమువారిని గౌరవిస్తూ, వారికి సరియైన సమాధానాలనిచ్చేవారు. తోటిమంత్రుల గౌరవమును పొందుటకు



కూడిన సంతకం లేకపోయింతేదాని చింతించుటకులదుల ఆతనిను సంతోషించుముడెను. ఒక చిరునవ్వు, తీయనివాక్యముతోనే ఖేరు గారు అందరిని జయించినారు గాని అందరిని బెదరించి, ఎదిరించి, చిన్నబుచ్చి, తాను మేధావియని

యుండరు. మొరార్జీగారికన్న అనుభవజ్ఞులగు మంత్రులును వున్నారు. కాని మొత్తముమీద యెక్కువ లక్షణములుగలిగి కొందరినైన ప్రజానురంజకముగ పరిపాలించగల మంత్రి మండలి కావలసివచ్చినప్పుడు శక్తివంతులగు ముఖ్యమంత్రి మొరార్జీయే ఇప్పట్లో.

ఈ విషయము మిగిలిన ఎవరుండెనుగువు మంత్రులకును తెలియును. అందుచేతనే వారు మొరార్జీతో ఆలోచించుచూ, ప్రజాభిప్రాయమును పారముగ తెలుగుల సాగుచుందురు. అందరును తమ స్వతంత్రమును కోల్పోవకుండ కరేయు ముఖ్యమంత్రితోటి "హాఁజీ" యని అను చుందురు. అందుచేతనే బొంబాయి మంత్రివర్గం ఖేరుగారి నాయకత్వాన ఎంతో సాధించగల్గింది. ఇంకా సాధించగలదనే ఆశ చాలమందికిగలదు.

•• •• ••

కేంద్రమంత్రివర్గనిర్మాణము విషయమై బొంబాయియందు అభిప్రాయములు భిన్నము

ఏదిఏట్లున్నా బొంబాయిప్రజలకు కాంగ్రెసు పట్ల అభిమానము పోలేదు

— వ్యాసకర్త —

శ్రీ బైరవరసు హనుమంతరావు

(బొంబాయి)

★

హనుమంతరావుగారు 'జమీన్ రైతు'కు ప్రత్యేకంగా వ్రాస్తున్న వ్యాసాలలో ఇది మూడవది. ఇతర రాష్ట్రాలలో సంచరించి, అప్పటి రాజకీయాలను సమగ్రంగా ఆలోకించిన పత్రికా రచయిత శ్రీ హనుమంతరావు. ఈ వారం బొంబాయి మంత్రివర్గంపట్ల, కేంద్ర మంత్రివర్గ నిర్మాణం పట్ల బొంబాయి ప్రజల అభిప్రాయాలను వివరించారు. ఇదేవిధంగా ప్రతివారం ఇతర రాష్ట్ర రాజకీయాలను 'జమీన్ రైతు' పాఠకులకు పరిచయం చేస్తుండగలరు.

—సం॥ జ॥ రై॥

ఖేరుగారి అణకువ ముఖ్యమైన లక్షణముగ నుండేది.

ఖేరుగారు ఎక్కువ మేధావంతులనీ అతి సమర్థులనీ పేరుపొందకపోయినా ప్రజారంజకుడని పేరుపొందెను. ఆయనగారివద్దకు ప్రభు

పించుకొని కాలము గడుపలేదు.

ఖేరుగారి పరిపాలనా విధానములో లోపములేవనిగాని, ఆయన ఏర్పరచుకొనినకార్యా అంతా గులాబీపూలతో నిండియుండెననిగాని అనుటలేదు. ఆయనయందు అట్టి కైరియుద్దేశ్యములను గలిగియుండలేదు.

ధర్మబుద్ధి, సహనము, స్వార్థరాహిత్యము - ఈ లక్షణములుండెను ఖేరు గారికి.

ఈ మాట అసెంబ్లీకి ఎన్నుకోబడదలచుకొనిరందున అందరును అంగీకరిస్తారు.

ప్రస్తుతపు రెవిన్యూమంత్రి మొరార్జీదేశాయి గారు ఈ మాట ముఖ్యమంత్రి యైనారు. వ్యక్తిత్వమున మొరార్జీగారికిని మిగిలిన ఎవరుండెను గురితో ఎంతో భేదా గలదు. కాని అందరమూకలసి పనిచేసినగాని రాష్ట్రపరిపాలన నడువదు అనే నిశ్చయము లోపల్యేండుగుచేకొనిగలరు. మొరార్జీగారు అందరు 'హాఁజీ'లే యుండవలెనని కోరలేదు. ఆయనకన్న తెలివిగలవారు మంత్రివర్గములోనున్నారు. ఆయనకన్న రెండవ మంత్రి హిరేగారి కెక్కువ పలుకుబడిగలదు. ఆయనకన్న ఎక్కువ చురుకుదనము డా. జీవరాజ్ మెహతాకుగల దని కొందరంటారు. జీవితములో ఎవరితోగాని జీవరాజ్ మెహతాగారు "ఒత్తమండీ" అని

అంగనున్నవి.

ఆర్థికమంత్రి చింతామణి దేశముఖ్ గారి విషయమై అందరకును అంగీకారముగలదు. ఎన్. వి. గాడ్గిల్ గారి విషయమై ఆశ్చర్యకర నెహ్రూగారియెడ అసంతృప్తి గలదు.

గాడ్గిల్ గారిని మంత్రిగ మరల వరించుటయో వరించకపోవుటయో ప్రధానమంత్రిగారి హక్కు. అందులోనూ, పార్లమెంటులోని ముఖ్యరాజకీయవర్గముగనుండెడి కాంగ్రెసుకే విజేత్రియైన నాయకుడుగ ఎన్నుకోబడిన నెహ్రూగారి అధికారమును విమర్శించుటకు పూనుకొనుట అనుచితమని అందరును అంగీకరింతురు.

సర్దారు వల్లభాయిపటేలుగారు స్వర్గస్థులైన పిమ్మట ఎక్కువగ దుఃఖము చెందిన అగ్రవర్గములో గాడ్గిల్ గారొకరు. గాడ్గిల్ గారిని తొలుత కేంద్రమంత్రివర్గమునకు నెహ్రూతో చెప్పి నియమించినది సర్దారు. అయినను, గాడ్గిల్ నెహ్రూ పెద్దయెడల గౌరవముతోనే చూచుచుండెను. ఇప్పటికిని చూచుచున్నారు. కాని మౌలానా అబ్దుల్ కలాం అజాదువలెగాని రాజకుమారి అమృతకౌరువలెగాని నెహ్రూను పూజించియెరుగరు. గాడ్గిల్ కు విగ్రహారాధనయందు విశ్వాసముతక్కువ.

● 6-వ పేజీలో

గుల్జారీలాల్ నందాను గుజరాతీయుడుగా పరిగణించరా?

కాంగ్రెసులోని ఆంధ్రమంత్రులు చాలా మంది తమ తమ ప్రతిష్ఠను పెంచుకొని తమలను తమనే పాయముచేయుచుండిరని నేటికిని వినుచుంటిమి. సమర్థులు, స్వార్థరహితులు కొందరుండిరి కాని వారికి ఇప్పుడు ఆదరణ లేకుండెను. ఒకరిద్దరికి గాంధీమహాత్ముని కూడ లేనట్టి గాంధీయిజమునందు పెద్దవిశ్వాస ముండెను. ఈ కారణములవలననే ఇప్పటికి ఆర గిన ఎన్నికలలో ఫలితములు చాలవరకు కాంగ్రెసుకు ప్రతికూలముగనుండెను.

•• •• ••

త్వవర్గ కార్యదర్శులుగాని విద్యాశాఖాధికారి గాని మరియే అధికారిగాని ఫైల్సును (కాగితాల కట్ట) ని పంపితే ఆయనవద్దనుండి ఆ ఫైల్సు మరల రావటానికి వారాలు మాసాలుపట్టేది. ఈ ఆలస్యమును గమనించి అధికారులు స్వయముగా మాటలాడి అతని అభిప్రాయమును కనుగొని ఖేరుగారి కడలనుండి ఫైల్సును మరల తెప్పించుకొని వారి పరిపాలనావిధానములోని మార్పులను గావించెడివారు. పని జరిగిపోతుండేది వందల కాగితాలమీద తన "అవును" "కాదు" "ఆలోచిద్దాం పిమ్మట" అనే సమాధానాలలో

'జమీన్ రైతు' చందా తగ్గింపు

సం॥రం చందా 6-8-0 :: విడిప్రతి 0-2-0

1-5-1952 తేదినుండి "జమీన్ రైతు" సంవత్సరచందా పదిరూపాయల నుండి రు 6-8-0 లకు తగ్గించాము. విడిప్రతిక 0-2-0 లు. పది రూపాయలచందా ఇదివరకు చెల్లించినవారికి మే 1 వరకు 10 రూపాయల వంతున, అప్పటినుండి 6-8-0 వంతున లెక్కకట్టబడును. మే 1 నుండి చెల్లించేవారు రు 6-8-0 లు మాత్రం చెల్లించవలెను. పాఠకులు చందా మార్పును గమనించి, విరివిగా చందాదారులుగా చేరి ప్రోత్సహించప్రార్థన.

—మేనేజింగ్ ఎడిటరు — జ॥ రై॥

జమీన్‌రైతు

30—5—1952 :: శుక్రవారము

శ్రీ నందన, జ్యేష్ఠ శుద్ధ నవమి

రైతులకు తీరనినష్టం

నిన్నటివరకు జామంతే చితికిపోయిన నెల్లూరు జిల్లా రైతాంగానికి మొన్న 21, 22, 23తేదు లందు కురిసినవర్షం, గాలి తీరని నష్టం కలుగజేసింది.

ఈ తుపానువల్ల ఒకవంక సంతోషం, మరొకవంక విచారం పొందవలసినట్లుగావుంది.

జిల్లాఅంతటా మంచివర్షం కురిసి చెరువులు కుంటలు అన్నీ నిండిపోయ్యాయి. కొన్ని చెరువులు తెగినా, సాధారణంగా ఈవర్షం రైతులకు అత్యంత వుపయోగకారియని చెప్పవచ్చు. వానకొరకు ఆత్రుతతోచూచుకొని ఎదురుచూస్తుం డిన రైతులోకానికిది ఆనందదాయకం.

కాని, ఆనందంతో దుఃఖము పెనవేసింది. చలిగాలికి, వర్షానికి డెల్టాకరిశేకమైన నెల్లూరు, కోవూరు తాలూకాలలో, మెట్టప్రాంతమైన కందుకూరుపేట, ఉదయగిరి వగైరా తాలూకాలలో పశువుల నష్టం చెప్పటకు వీలులేనంతగా జరిగింది. తెల్లపశువులు, బర్రెలు వేనవేలు చచ్చాయి. సరైన లెక్కలుతీస్తే చనిపోయిన వాటిసంఖ్య లక్షకు మించిపోతుందేమో నని పిస్తుంది. ఇక గొర్రెలు, మేకలు ఎన్నటంవద్దని అన్నటునే చచ్చాయి. ఏటి నష్టం మెట్ట తాలూకాలలో అత్యధికం. కొన్నిలక్షలుంటా యని మాకు చేరుతున్న వార్తలనుబట్టి పూహించుకోవలసి వస్తుంది.

తెల్లపశువుల్లో ఎద్దులు ఎక్కువచేసుండడం అద్ఋష్టము అవులు, కోడెదూడలు విశేషంగాదుర్మరణంపాలైనవి. అకస్మాత్తుగా బర్రెలుకూడా! ఈ సంవత్సరం అమ్మకానికవచ్చేకోడెదూడలు ఒక్కొక రైతుకు పదులు, వందలు పోవడం రైతుకు కోలుకోలేని నష్టమనవలసివుంటుంది.

ఇక సన్నజీవాలవిషయం. ప్రాయంతో ఏ వాలు గైరు సంవత్సరాలనుండో బాధపడుతున్న మెట్టతాలూకాలలో సన్నజీవాల పోషణ, వ్యాపారమే వారి జీవనంగావుండినది. ఉన్న ఆస్తిపాస్తులు, ధనం అంతా వాటిమీద పెట్టించి, వాటినే ఆధారంగా చేసుకొని ఎంతోమంది జీవిస్తున్నారు. అలాటివారు ఈ నష్టంతో పూర్తిగా మునిగిపోయారు. మించి మిగిలిన ఈ నష్టంతో వ్యవసాయానికి నీళ్లు లభ్యమయ్యాయనే సంతోషమే ఆ రైతులకు కలగడంలేదు.

ఒక్క కావలి, కందుకూరు వగైరా మూడు నాలుగు తాలూకాలు మాత్రం ఈ నష్టానికి అంతగా గురికాలేదు.

ఈవిధంగా తుపానువల్ల జిల్లాలోని పశుసంపద కుదుంచుకొనిపోయింది.

అందువల్ల ప్రభుత్వం ఈ నష్టాన్ని సమగ్రంగా తెలుసుకొని, ఈ దెబ్బనుండి కోలుకోలేని చిన్న రైతులకు ధనికంగా సహాయంచేయుట ద్వారా గాని, అప్పులిచ్చుటద్వారాగాని పూర్తిగాతోడ్పడవలసివుంది. జిల్లా కలెక్టరు ఈవిషయంలోశ్రద్ధగా లెక్కలు తీయించి, ప్రభుత్వాన్నుండి రావలసినసహాయంవచ్చేలాగా ప్రయత్నించాలని కోరుచున్నాము.

విశేషంగా పశునష్టాన్ని పొందిన రైతాంగానికి మా సానుభూతి.

పెన్నకు ఇద్దరు బలి!

ఈ సంవత్సరానికి ప్రథమ వర్షాగమంగావచ్చిన పెన్న ప్రవాహం రెండు నిండు ప్రాణాలను 29 తేది సాయంకాలం బలితీసుకున్నది.

నిన్న ఏట్లో నీళ్లు తగ్గగా మధ్యాహ్నం 3, 4 గంటల మధ్య, ఒక గంటసేపు, ట్రాఫిక్ కు రోడ్డు తెరిచారు, ఆ తర్వాత సంగంవద్ద నీళ్లు తగిలాయని తెలియగానే ఇద్దరు గేట్లు మూసివేశారు. ఆ తర్వాత 5 గంటల ప్రాంతంలో, ఏటి వుత్తరపు ఒడ్డునుండి కట్టెలకు పోయి అందుకుని ఏటిలో పడచివస్తుండగా, అందులో ఒక అరకరని నెత్తినవున్న కట్టెల మోపు క్రిందపడగా దాన్ని ఎత్తుకోబోగా ప్రవాహం అతన్ని కొట్టివేసిందని, కొంతదూరం కొట్టుకపోయి, తెప్పరిల్లుకొని కాస్తని తిన్నగా అనకట్టవైపు చాలదూరంవచ్చి, తిరిగి నిల్చగా తిరిగా కొట్టివేయబడి, కొంతదూరం ఈదాదని, కాని బ్యారేజీకి పడమరగా వుండు సుడిగుండంలో పడిపోయాడని, తిరిగా బయటికి రాలేదని తెలుస్తున్నది. ఇదే విధంగా సాయంకాలం 5.30 ప్రాంతంల్లో నెల్లూరు రూనాది ఒకడు అకస్మాత్తుగా పడి చనిపోయినట్టు తెలుస్తున్నది.

నిన్నటికంటే ఈరోజు అనకట్టమీదనీళ్లు ఎక్కువయ్యాయి. ఈ రోజు (30 తేది) ఉదయం అనకట్టమీద మూడడుగుల నీరు పారుతున్నది. మరొక అడుగు ఎక్కువకావచ్చు.

కలిగిరి, నెల్లూరు, సర్వేపల్లి చెరువులకు పూర్తిగా నీర్లు వదలబడినవి. 29 తేది వుదయం ఈ రిజర్వాయర్ల నీటిమట్టం.

కలిగిరి	:	15. 7 అ॥
నెల్లూరు	:	13. ,,
సర్వేపల్లి	:	5. 7 ,,

నెల్లూరుజిల్లాలో—

డాక్టర్ కుమారప్ప పర్యటన

విఖ్యాత గాంధీ ఆర్థికశాస్త్ర, డాక్టరు జె. సి. కుమరప్ప నెల్లూరుజిల్లా గ్రామప్రాంతాలలో జూన్ 9, 10, 11 పర్యటించబోతున్నారు.

9 తేది మధ్యాహ్నం ఎక్స్‌ప్రెస్‌లో (మద్రాసునుండి వచ్చేరి) గూడూరులో దిగుతారు. బహిరంగసభ. 2 గం॥లకు నెల్లూరు. సాయంత్రం సిద్ధిపురంకాలనీ, బిటజనూరు, దుత్తలూరులమీదుగా ఉదయగిరి.

10 తేది ఉదయం సీతారాంపురం, పామూరు, సాయంత్రం కనిగిరి.

11 తేది ఉదయం పొదిలి, మధ్యాహ్నం కందుకూరు, సాయంత్రం కావలి. సా॥ 6-20 గంటలకు నెల్లూరు కాలేజిమైదానంలో బహిరంగసభ.

వారితోకూడా జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డి, కార్యదర్శిని వక్కా రంగ నాయకమ్మగారలు పర్యటింతురు.

జిల్లాలో పశునష్టం

కలెక్టరువద్దకు రామయ్యగారి రాయబారం

ఈ నెల 21, 22, 23 తేదుల తుపాను మూలంగా, జిల్లాకు సంభవించిన విశేష పశునష్టం విషయంలో, జిల్లాకాంగ్రెసు కార్యదర్శి బెజ్జంకంటి రాఘవయ్యగారు, 26 తేది కలెక్టరును కలుసుకొని, పశువులుకోనుటకు రైతులకు విరివిగా అప్పులిప్పించాలని, తెల్లజోన్నవిత్తనాలు తెప్పించి రైతులకందించాలని చెప్పారు. ఏటికి నీరువచ్చినాకూడా సర్వేపల్లి రిజర్వాయరుకు నీరు రెట్టబుండదాన్ని కలెక్టరు దృష్టికి తెచ్చారు. తాము తయారుచేసిన సమగ్రాసం మెట్టతాలూకాలకు పంపుటకు రవాణా కింటకే ఏర్పాటుచేయవలసిందిగాకూడా కోరిరి.

— వా వి.

[4 వ కాలం కొరవ]

ఎవరీ పిల్లవాడు?

గత మాసం 15 తేది తిండిలేక స్మారకము తప్పి పడివీధిలో 14 సంవత్సరాల పిల్లవాడు పడివుండగా మానవసేవకుడు కోడూరుబాలిరెడ్డి, ఆ కుర్రవాన్ని తీసుకొచ్చి, తిండిపెట్టించి, వివరమడుగగా, తనది విజయవాడని, తండ్రి ఆద్య రేటు కోలా చంద్రశేఖరశర్మని చెప్పాడు. ఈ విషయంవారి తల్లిదండ్రులకు టెలిద్వారా తెలియజేస్తే, టెలి తిరిగివచ్చింది. పోలీస్, పిల్లల రిమాండుహోం సూపరింటెండెంటు దత్తుగారు చేసిన ప్రయత్నాలు నిరుపయోగమైనాయి. పిల్లవాడు బళ్లారి గవర్నమెంటు సర్టిఫైడ్ స్కూలుకు పంపబడ్డాడు.

ఆ కుర్రవాడు చురుకైనవాడు. తెలివితేట లున్నవి. పెద్దభార్య కొడుకట. ఇంటిలో నిరాదరణే అతని పరారీకి కారణమని ఆ పిల్లవాని మాటలనుబట్టి పూహించుకోవచ్చు.

ఇలాటి కేసు లెవరికైనా తటస్థపడితే, తన కప్పగించమని, వారిమంచిచెడ్డలు, తర్వాతితీసుకోవలసినచర్యలు తానే చూచుకోగలనని వి. యస్. దత్తుగారు తెలియజేస్తున్నారు.

టాక్సీల వేట

స్వంత కార్ల రూపంలో, పాలిస్‌కు కళ్లు గప్పి, ప్రభుత్వానికి పన్ను ఎగవేసి, పుయ్యాలకాలువగట్టున విడిదిచేసివుండే టాక్సీలను ఇటీవల పోలీస్ వేటాడి పట్టుకొంటున్నదని, కొందరికి పనిరూపాయల జుల్మానాకూడా పడిందని ప్రుంటకోడ్డువార్త.

దర్శిసభ వాయిదా

జూన్ 1 తేది జరుగనుండిన దర్శి గ్రామ మహాసభ వాయిదావడింది. తిరుగా యెప్పుడు జరిగేదీ తర్వాత తెల్పబడునని మహాసభవారు తెలియజేస్తున్నారు.

టౌనువార్తలు

టౌనుకాంగ్రెసు సంఘం

టౌనుకాంగ్రెస్‌వారుల సమావేశం 26 తేది జిల్లా కార్యదర్శి రాఘవయ్యగారి ఇంటిలో జరిగింది. న్యాయవాది, నిత్య మహోకార్యకర్త తేలతా చెంచురాఘవయ్యగారిని అధ్యక్షులుగ; ఇటీవల రాజకీయఖైదీ శివానీ, పాతకాంగ్రెసువాది, ఖాదీసేవకోద్యమకర్త కోమడూరుపార్థసారథి అయ్యంగార్ గారిని ఉపాధ్యక్షులుగ; ఖద్దరు ప్రచారకుడు, నిర్మాణకార్యక్రమ అనుష్ఠీతుడు, సేవాగ్రాంశిక్షితుడు టంకసాలధిద్రగిరి, కమ్యూనిస్టు K. M. P. రాజకీయాన్ని వ్యతిరేకించే నిజమైన కాంగ్రెసుకార్యకర్త ... గోపాలకృష్ణ, శర్మగార్లను కార్యదర్శులుగా, మరి 21 మంది సభ్యులతో పట్టణ కాంగ్రెసు సంఘాన్ని నిర్మించారు.

మధ్యనిషేధం కఠినంగా అమలుపరచవలసిందని, దానికి తమ సంపూర్ణసహకారం వుండగలదని, మొన్నటి గాలివానకు పశువులు విశేషంగా నష్టమయ్యాయని, ఆ రైతులకు ప్రభుత్వం సహాయపడాలనికోరుతూ తీర్మానించారు.

ఒక్క టౌనుకమిటీ సక్రమంగా, చురుగ్గా వ్యవహరిస్తే జిల్లాఅంతాకూడా కాంగ్రెసుకీర్తి మెరిగేదానికి వీలుంటుంది. టౌనులోకూడా వార్డుకమిటీలను ఏర్పరచి, ప్రజల నిత్యనైమిత్తిక అవసరాలలో భాగస్వాములై పనిచేయవలసి వుంది. కాంగ్రెసు పెద్దలువచ్చినప్పుడు గాని, లేక స్థానికనాయకులచే నాహ్వానించి గానితరచు బహిరంగసభలు జరపడం, కాంగ్రెస్ ప్రభుత్వ కార్యకలాపాలను, నిత్యమారకంగా వుత్పన్నమవుతున్న సమస్యలయెడ కాంగ్రెసుదృక్పథాన్ని, కాంగ్రెసు కార్యవిధానాన్ని స్పష్టపరచడంద్వారా ప్రజలతో సన్నిహితసంబంధం పెంపొందించుకోవాలె. ప్రభుత్వంవల్లగాని, మునిసిపాలిటీ మూలంగాగాని ప్రజలకు అవసరమైన సహాయానికి టౌనుకాంగ్రెసు సంఘం పనిచేయవలెను. కార్మికులు, విద్యార్థులనుకూడా సంఘటితపరచే కార్యక్రమానికికూడా వుపక్రమించవలెను. బ్లాకుమార్కెట్, దొంగరవాణా, నిరంతరంజరిగే జోలీ దొంగతనం ఇలాంటి విషయాల్లోకూడా కఠినంగా వ్యవహరించవలసివుంటుంది.

పాతకమిటీల వలె నామకార్థంగాగాక, క్రొత్తవాతావరణాన్ని, నూతన్నశైతన్యాన్ని ఈ కమిటీకల్పించి, కాంగ్రెసు అంటే ఆశ పుట్టించగలదని ఆశిస్తాము.

29 తేది టవున్ కార్యదర్శి, మొన్నటి తుపానుకు గుడిసెలుపడిపోయిన నూరుమంది యానాదులను కలెక్టరువద్దకు రాయబారం వెడపడం. వారందరికి నష్టాన్నిబట్టి గుడిసెకు రు10, 15, 25 ల వంతున సహాయంచేయిస్తానని కలెక్టరు చెప్పడం సంతోషవార్త.

● కొరత 3 వ కాలంలో

శ్రీ వాణి ట్యుటోరియల్ స్కూలు, [51, (మంటపాలు) అవారివీధి — నెల్లూరు.

ఆంధ్రమెట్రిక్, S. S. L. C విద్యార్థులకు శ్రద్ధతో ట్యూషన్ చెప్పబడును. సెప్టెంబరు, అక్టోబరు పరీక్షలకు స్పెషల్ ట్యూషన్. బాలికలకు ప్రత్యేకఏర్పాట్లుగలవు. పోస్టల్ ట్యూషన్ చెప్పబడును. జూన్ 2 తేదినుండి క్లాసులు ప్రారంభము. 2 అణాల స్టాంపు పంపిన లకే వివరములకు.

—డి. ఎస్. రావు. ప్రి

నెల్లూరు నలుచెరగులా

——— విమర్శకుడు ———

కాంగ్రెస్‌కార్యవర్గం

ఇదివరలో జిల్లా కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షు, కార్యదర్శుల ఎన్నికమాత్రం జరిగి, తక్కిన కార్యవర్గనిర్మాణబాధ్యత అధ్యక్షుడు గోపాలరెడ్డిగారికి వదలిపెట్టబడింది.

ఆ ప్రైవ పెనుమాళ్ల నాయుడు, బెజవాడ సుబ్బ రామరెడ్డిగార్లు ఉపాధ్యక్షులుగా; బొమ్మ శేషురెడ్డి, నర్కూ రంగనాయకమ్మగారలు సంయుక్త కార్యదర్శులుగానూ; మహమ్మద్ ఖాజామొహిద్దీన్ సాహెబ్ కోశాధికారి జిల్లాలోని రాష్ట్ర కాంగ్రెసుసభ్యులు, కాంగ్రెసు శాసనసభ్యులు, కార్యవర్గసభ్యులుగా వుందురని అధ్యక్షులు ప్రకటిస్తున్నారు. అంటే కార్యవర్గంలో ఈ దిగువ వ్యక్తులుంటారన్న మాట.

మనుం మాలకొండారెడ్డి
వలమోటు చెంచురామానాయుడు,
బేమిరెడ్డి అయ్యపరెడ్డి,
కాసిం వెంకటరెడ్డి
ఏ. సి. సుబ్బారెడ్డి
మాకినేని నర్సయ్య
రేబాల లక్ష్మరరెడ్డి
బంగల్లు కోదండరామరెడ్డి
బేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి
పిలారు ఈశ్వరయ్య
పాదిలేటి వెంకటస్వామిరెడ్డి
పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి
దండిమూడి దశరథరామయ్య
కమలం వుణ్యాళం
మహమ్మద్ ఖాజామొహిద్దీన్
బద్వేపాటి రామిరెడ్డి

పి. సి. సి. సభ్యులలో ఇది కొండయ్య, బేజాటి వెంకటరెడ్డిగార్లు కాంగ్రెసుకు రాజీనామా ఇచ్చివున్నారు. వారిస్థానాలు ఇంకా భర్తీచేసినట్టులేదు.

ఆఫీసుకార్యదర్శిగా మన్నేపల్లి హనుమంతరావు, పబ్లిసిటీఆఫీసరుగా చేమూరు లక్ష్మయ్యగారిని నియమించిరి.

కార్యవర్గసమావేశం

కాంగ్రెస్ సంఘపునర్నిర్మాణం, కాంగ్రెస్ సభ్యత్వం, క్షామపరిస్థితులు, మద్యనిషేధం అమలు జరిగేరా విషయాలు చర్చించుటకు జిల్లా కాంగ్రెసు కార్యవర్గసమావేశం జూన్ 2 తేది సా॥ 4-30 లకు తన ఇంటియందు జరుపవలెనని ప్రధానకార్యదర్శి రాఘవయ్యగారు తెలియజేస్తున్నారు.

◆ ◆ ◆

గోపాలరెడ్డిగారి సంచారం

కావలి తాలూకా కాంగ్రెసు సంఘాలను పునర్నిర్మించే కార్యక్రమంలో ప్రాంత అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారు ఈ 3 తేది మొదలు 6 తేది వరకు కూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, రాపూరు తాలూకాలలో సంచరించబోతున్నారు. వారిపర్యటన కార్యక్రమం:-

3 తేది:	కూడూరు
4 ,,	సూళ్లూరుపేట
5 ,,	వెంకటగిరి
6 ,,	పొదలకూరు

పైగ్రామాల ప్రదేశాలలో ఉదయం 9-30 లకు కార్యకర్తలు కాంగ్రెసు వారులు సభా ... 3.30 లకు ... కాంగ్రెసు

సంఘనిర్మాణము జరుగును. ఆయాతాలూకాల లోని కాంగ్రెసువాదులెల్లరు పై సమావేశాలకు హాజరు కావలసినదిగా జిల్లా కాంగ్రెసు సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

◆ ◆ ◆

వ్యవసాయశాఖ తప్పుడుతనం

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు కలెక్టరుకు వ్రాసిన ఒక జాబులో వ్యవసాయశాఖ వారి తప్పుడువిధానం బైటబడుతున్నది.

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి కుటుంబం 200 పుట్లున్నా, ధాన్యం ప్రొక్యూర్‌మెంటుకు యివ్వలేదనీ, కలెక్టరు స్వయంగా వెళ్లినా సాధ్యం కాలేదనీ, తర్వాత విచారించబోతే, ఆ ధాన్యాన్ని వ్యవసాయశాఖవారు విత్తనాలక్రింద పేర్లుపెట్టేకున్నారని తెలుస్తున్నది.

ఇందులో ఒక పెద్ద కుంభకోణం జరిగినట్లు తెలుస్తున్నది. విత్తనాలు తీసుకునేటందుల ఆ ధాన్యం గత సంవత్సరం పండిందెప్పుడే వ్యవసాయశాఖవారు పరీక్ష చేయవలెననీ, తిరిగి పంటమీద పరీక్షచేయవలెననీ, (విత్తనాలు కొందుమార్లు రెండవసారి కొనవలెనని సాధారణ నియమము) తర్వాత మొలకకట్టి దానికి మొలకెత్తిందా లేదా అని పరీక్షచేసి తర్వాత విత్తనాలక్రింద తీసుకోవలెనని రూల్సు వున్నది.

కాని మన వ్యవసాయశాఖవారు ఆ పిచ్చిపని ఏమీ చేయకనే పుట్టి 1.కి రు 60 లు చొప్పున ఇచ్చి 350 పుట్లు వీర్యాలు కొనుకున్నారట. ఈ విషయంలో వ్యవసాయశాఖవారు పొరపాటో, బుద్ధిపూర్వకమైన తప్పో చేశారు. సాధారణ ధాన్యం విత్తనాలక్రింద కొనేటందుల 60 రూ. చెల్లించవలెసి సాధారణ ధాన్యాన్ని ప్రొక్యూర్ చేసి యిచ్చినట్టు. పుట్టి 1-కి రు 60 లు చొప్పు అంటే 350 పుట్లకు 21 వేల రూపాయలు పార్లమెంటు సభ్యుడైన శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి కుటుంబానికి అదనంగా కట్టిపెట్టడమన్న మాట. పార్లమెంటు సభ్యుని మెప్పించటానికి వ్యవసాయశాఖవారు లొంగిపోయినారనే విమర్శను కాదనలేము. ఈవిషయాన్ని విచారించి నిజమైతే వ్యవసాయశాఖ చేసిన తప్పిదానికి తగిన శిక్ష విధించవలసి వుంటుంది.

రాఘవయ్యగారు మరొక విషయం కూడ వెల్లడించారు. గతసంవత్సరంగూడా యుద్ధపుఖర్చు కొంత సగానికిసగం తగ్గించివెంటనే, యీలాభం సామాన్యరైతాంగానికి అందేలోపల కొన్ని కట్టలు బస్తాలను దొడ్లకుటుంబానికి యిచ్చారని చెప్పినా. ఇందులో ఒక శాఖ పక్షపాతముగా, అది కాంగ్రెసు తరఫున అనిపించుకోదు. అయితే వ్యవసాయశాఖవారు ధరలతగ్గినవెంటనే తను సరిచూరణచేసి, యీలాభాన్ని కేవలం పెద్దవారికేగాక, సామాన్యరైతాంగం పొందేటట్లు చేసి వుండవచ్చు.

రాఘవయ్యగారి జాబుకు కలెక్టరు జవాబు వ్రాసినా, పైన వివరించిన విత్తనాలవిషయాన్ని గూర్చి ప్రస్తావించకనే, యీయనవిషయాన్ని గూర్చిమాత్రం "అందరికి యిచ్చినట్లే కొడ్ల కుటుంబానికికూడా యిచ్చినాము" అని సమాధానం వ్రాశారట. అనగా విత్తనాల విషయంలో కుంభకోణం జరిగిందని ఒప్పుకున్నట్లే. పార్లమెంటు సభ్యత్వానికి పారితోషికమా

అన్నట్లు, 21 వేల రూపాయలు అధనంగా వారి కుటుంబానికి సాట్టింది అని భావము.

ఏమైనా యిది కుంభకోణంకాదంటే, కాదు. ఈ 21 వేల లాభాన్ని సామాన్య రైతాంగానికైనా పుట్టినెరుంచితే లోకం సంతోషించును.

◆ ◆ ◆

బి. ఏ. ఫలితాలు

1952 మార్చి - ఏప్రిల్‌లో జరిగిన వి. ఆర్. కాలేజి బి. ఏ. పరీక్ష ఫలితాలువివరం:-

పూర్తిగా పరీక్షకుపోవుటకు అర్హత కలిగినవారు	110
అందులో పరీక్షకు కూర్చున్నవారు	103
ఉత్తీర్ణులైనవారు	53
నూటికి రామారు	51

సబ్జక్టు	పరీక్షకుపోయినవారు	ఉత్తీర్ణులైనవారు	నూటికి రామారు
ఇంగ్లీషు	107	80	75
తెలుగు	91	66	72
సంస్కృతం	4	2	50
హిందీ	9	8	89
ఉర్దు	5	3	60
లెక్కలు (మెయిన్)	38	22	58
హిస్టరీ (,,)	7	5	71
ఎకనమిక్సు ,,	60	47	78

ఫస్టుక్లాసులు:- లెక్కలలో నలుగురు ప్రథమ శ్రేణిలో వుత్తీర్ణులయ్యారు.

సెకండుక్లాసులు:- ఇంగ్లీషులో 1, తెలుగు 1, లెక్కలు 4, హిస్టరి 1, ఎకనమిక్సు 2 సెకండుక్లాసులొచ్చాయి.

గత సంవత్సరంకన్నా వుత్తీర్ణులైనవారి సంఖ్య ఎక్కువ. పోయినసారి నూటికి 48 గురు కరిక్షయితే, ఈ సంవత్సరం 51 మంది ఉత్తీర్ణులయ్యారు. అదేవిధంగా ఇంగ్లీషు, తెలుగు, హిస్టరి (మెయిన్) ఎకనమిక్సులో అభివృద్ధి కనబడుతున్నది.

కాని ఎందువల్లనో ఈ సంవత్సరం లెక్కలలో పర్సంటేజీ కాకుండా, క్లాసులుకూడా తగ్గాయి. గత సంవత్సరం 6 మంది ప్రథమ శ్రేణిలో, 8 మంది ద్వితీయశ్రేణిలో వస్తే, ఈ సంవత్సరం ఫస్టు సెకండు క్లాసులు నలుగురే పొందగలిగారు. ఇదేవిధంగా హిందీ, ఉర్దు, సంస్కృతంలోకూడా నికృష్టిత గోచరిస్తుంది.

◆ ◆ ◆

నెల్లూరు బజారుధరలు

మొలగొలుకులు	పుట్టి 1.కి	233_13_4
కొర్నలు	,,	300_ 0_0
రాగులు	,,	280_ 0_0
వులవలు	కూడు 1.కి	18_ 8_0
నల్లపెసలు	,,	24_ 8_0
పచ్చపెసలు	,,	21_ 8_0
మినుములు	,,	26_ 0_0
పిల్లిపెసర్లు	,,	15_ 8_0
నువ్వులు	,,	35_ 0_0
కందులు	,,	23_ 0_0
తేకమిర్చి	వీశ 1 కి	1_ 8_0
చింతపండు	,,	0_ 7_6
బెల్లం	,,	0_10_0
కందిపప్పు	శేరు 1.కి	0_ 9_0
పెసలు	,,	0_ 9_0
మినపపప్పు	,,	0_11_0
నువ్వులనూనె	వీశ 1.కి	2_12_0
శనగనూనె	,,	1_11_0
ఆముదము	,,	2_ 8_0

వెండి, బంగారు

బంగారు సవర 1.కి	65_ 8_0
,, సవరఎత్తు	58_ 0_0
వెండి తులం 1 కి	1_11_0

జిల్లాలో పశువుల నష్టం

(మొదటిపేజి తరువాయి)

కాశమైంది. ఆరటిగూడా పూర్తిగా దెబ్బతిన్నది. ఒక్క శిబూరు 'బిట్,' బిట్ 2 లలోనే 20 వేల రూపాయలకుపైగా నష్టముంటుందట.

చేడూరు ఫిర్కాలో పశువులనష్టం అన్ని ఫిర్కాలకంటే ఎక్కువగావున్నట్టు తెలుస్తున్నది. ఒక్క కోడూరులోనే 4, 5 వందలకు పైగా పోయాయట.

వరకవిపూడి జేజాటి రామచంద్రారెడ్డి వగైరాలకు పెద్ద నష్టమట.

పాత్ మాల్పూరులో నూరు పశువులకుపైగా చచ్చిపోయాయి.

కోవూరు టౌనులో

కోవూరు టౌనులో 500 పశువులు గాలివానకుచచ్చాయి. తాలూకా ఇతరప్రాంతాల్లో గూడా విశేషంగా నష్టమైనట్టు తెలుస్తున్నది.

ఉదయగిరితాలూకా

తిమ్మారెడ్డిపల్లె వగైరాగ్రామాలు

తిమ్మారెడ్డిపల్లెలో 600, రామాపురంలో 500, పోలవరం గ్రామంలో 50 గొర్రెలు, ఆయుదుకందలు పశువులు తడిచేసే ఒక దొడ్డు, ఒకటి లో 100 గొర్రెలు నష్టమయ్యాయి. దక్కనూరుకు వచ్చివుండిన కొంకారెడ్డిపల్లె మంద గుంపు వుక్కెట్లో కొట్టుకపోయినది. మొత్తం 50 వేలు నష్టముంటుంది. కనిపించారు చెరువు తెగిపోయింది. —సందిరెడ్డి రామయ్య.

కందుకూరుతాలూకా

ఉలవపాడుంపూనా జరిగిన వర్షంమూలంగా కొత్తపాటి పశునష్టం, ఆస్తినష్టంలకిగా లేదు, ఈసారు సంవత్సరాలనుండి వర్షంలేక, వర్షం కొరత ఎదురుచూడయమైన రైతాంగం ఉంతో ప్రిక్కున్నది. మాగాణి–మెట్ట–తోటపైర్లు పెట్టుకొనుటకు ఎంతో అనుకూలంగావుంది.

—కూచిపూడి వెంకటసుబ్బయ్య.

కనిగిరితాలూకా

13 సదున్నవర్షం కురిసింది మంచినీటికి కనిగిరి ప్రజలు పడుతుండిన బాధలు తీరినవి. చెరువులు, కుంటలునిండి, ఆటుగులు పారుచున్నవి. కనిగిరిలో మంచినీళ్లరొయ్యపు నిండినవి. బావులన్నిటిలో నీరు పైకివచ్చింది. ఈ సంవత్సరానికి నీటికరువు తీరినట్లే. ఏమైనా కాల్వతవిధారణకు ప్రభుత్వం ప్రయత్నించవలెను.

—బి. మాలకొండారెడ్డి.

బ్రాహ్మణక్రాక నష్టం

కావలి తాలూకా బ్రాహ్మణక్రాకలో జిల్లాబోర్డుకేసిన స్కూలు మెంబరు పెద్దమాలి కంచేటి వరదారెడ్డి కొట్టంపైపడింది. కొట్టంలో 70 పశువులు వుండినవి అందులో నాలుగు ఆవులు, రెండు లక్కెలుమాత్రం చచ్చినవి. గ్రామంలో మరేమి నష్టంలేదు.

—బి. రామిరెడ్డి

దర్శి తాలూకా

దర్శితాలూకాలో చాల చెరువులు తెగినవి, రైతులు కొన్నచేసే ప్రయత్నం లేదు పున్నారని తెలుస్తున్నది.

ఇదేవిధంగా జిల్లా నష్టం వివరించిగా బిడిరికాని అన్ని ప్రాంతాలనుండి సమాచారాలు ఇంకా అందలేదు అందినవరకు ప్రకటించాము.

జీవాంజన్



అన్ని జబ్బులకు నెప్పులకు జీవాంజన్

JEEYANJAN LABORATORIES LTD. MADRAS 14

SOLE AGENTS
K. K. PILLAI & CO.
75, MERCURY ROAD, SOWCARPETTAH, MADRAS 1

కుష్టు — బొల్లి
వగైరా మేహమర్ధులు — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
క్యాటలాగు ఉచితం.
జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]
"భాష్కరాశ్రమము"
గోపాలపురం : : కొవ్వూరు.గోదావరి.

యోగ రత్నాకరము
ఆయుర్వేదోగ్రంథముల గోరుకారందరు చదువతగినది
వ్రిథమ — ద్వితీయసంపుటములు రు 13/-
తపాలు ప్రత్యేకము.
డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
తండువారివీధి — నెల్లూరు.

పక్షవాతమునకు
కె. వి. నాయుడుగారి
పవనామృతము
(PARALYSISCURE)
అత్యద్భుతముగా పనిచేయును. ఎంత దీర్ఘవ్యాధి యైనను ఎట్టిస్థితిలోనున్నను గ్యారంటీగానివారణ చేయును. మరదనిదని నిరాశ చెందనవసరంలేదు.
—వారం మందు రు 7—0—0 లు.
కె. వెంకయ్యనాయుడు,
165, అప్పుడుంవారివీధి - నెల్లూరు.

గనోక్వేల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి.

జమీన్ రైతు చందా

సంవత్సరమునకు	6—8—0
అర్ధసంవత్సరమునకు	3—4—0
విడిప్రతి	0—2—0

నా ఉత్తరదేశయాత్ర

★★★ శ్రీ ఎస్. యస్. కృష్ణమూర్తి ★★★

1-5-52 తేదీన శ్రీ పాండురంగ విఠలుని దర్శనమిచ్చినది. దర్శనమునకు ముందు చంద్రభాగ నదీస్నానము ఈ క్షేత్రమునకు వచ్చు భక్తజనముయొక్క భక్తి పూర్వాన్నుభవము. నిత్యకళ్యాణ పచ్చతోరణముగనుండి సర్వభక్త జనాకర్షణా రోగ్యములకు కేంద్రస్థానమగు ఈ పాండురంగని నగరమున దేవదర్శన మిప్పుడును మానసిక పరితృప్తానుభవము. ఈ దేవాగము కర్ణకఠోరము. ఆత్మానందసిద్ధి. విఠలుని యవ్యాజ ప్రేమపాత్రులైరుండి యిచ్చటకు వత్తురు. అచ్చటి వారిముఖములను చూచిన భక్తి పుట్టునొయి, ఆ మైభక్తి, కరణాగత త్వము మనస్సునకు స్ఫురించును. దర్శనమిచ్చినతరువాత, ఆ విఠలమూర్తిని, సాన్నిధ్యమును వదలిరాను బుద్ధిపుట్టదు.

పునహా

పట్టణము చరిత్రాత్మకముగ ప్రశస్తమైనది. భారతీయ క్షాత్రధర్మమూర్తి శివాజీమహారాజు కేంద్రస్థానముగ నిర్మించుకొనిన మహారాష్ట్ర ముఖ్యపట్టణము. మహారాష్ట్రులు ఆధునికాలమున అఖరాన్యులుగా కన్పట్టుచున్నారు. పురంధ్రీమణులు సంప్రదాయశీలిగాక, కార్యనిర్వాహకమున ముందంజ వేయువారై యున్నారు. ఆధునిక నాగరికతాయుతులును, ద్విదతృకటములపై నిరాఘాటముగ కార్యదురంధరలై పోవుచుందురు.

జనులందరు మర్యాదతోపను చేయక యాత్రీకులకు వాగ్సహాయ్యము చేయుచుందురు.

ఒక చిన్నకొండపై శ్రీపార్వతీదేవి ఆలయముగలదు. దేవళము చుట్టును ప్రాకారము ఒక రాజభవనమును పోలియుండును. ఈ మందిర ప్రాంతమునన్సే, పూర్వమొక మహారాష్ట్రయుద్ధముజరిగెను. ప్రతిదినమును ఈ దేవిని సేవించి, చాటు దారుల శ్రీ శివాజీ ఛత్రపతి పోవుచుండినట్లు వినియ్యము

పతిప్రతామాత, వ్యగ్రీయ కస్తూరిబా దేవి సమాధియూ, ప్రక్కన మహాదేవదేసాయి సమాధియూ, చూడదగినవి. భారతీయస్వారాజ్య ప్రాప్తినను భవించు ప్రతి తేనియుడును, ఇచ్చటకెళ్లి, స్వతాతిని, దేశ సంప్రదాయములను స్మరించుట, నొకవిధమగు తేజేస.

బొంబాయి

పట్టణము భారతదేశమున వ్యాపారమునకు ముఖ్యమైనది. ఇందు భవననిర్మాణము వింతగూర్చను. అమెరికానగరములవలె ఆకాశము లోనికి చొచ్చుకొనిపోవుచున్నవి. సముద్రతీరమునుండు మనోహర భవనములకు Marine Lines అనిపేరు.

మలబారు గిరులపై ఒక అత్యంతప్రాంతమునందై అనేక భవనములు నిర్మింపబడినవి. అందు ప్రధమమంత్రి నివాసము. వానిలో బరిదచ్చు ధనికులు పార్శ్వవారు నివసింతురు. 'మలబారు' అను పార్శ్వవ్యాపారి అచ్చట ప్రధమమున కాపుర ముండుటచే ఈగిరి కాపేరు ఆ పేరు వచ్చినది. ఇంకొకభాగమున కొండనుతులది, ప్రాన్‌సేస్ నదినుండి నీటిని పాతాళదలకేపి నిలువరుంచి, బొంబాయి మహాపట్టణమునకు నీటి ప్రవాహము అవిచ్ఛిన్నముగ జరుగునట్లు చేసెను ఈజలగర్భ గిరిపై, చక్కని వనముగా టుబడి, పట్టణవాసులకు అత్యంతముదముగు వాహ్యాళిస్థలము నేర్పడినది. ఈ వనమునకు కృత్రిమార్థమునొసంగు Hanging Gardens అనిపేరు కల్గియున్నది. ఇందుండు పచ్చికబయళ్లు చక్కగనుండును. లతలతో మృగములపోలిక అల్లికలు అల్లిన పొదరిండ్లు నాటబడియుండును.

విదర జార్జి (చక్రవర్తి) రాజ్ఞీయుకుడై వారినుండి బొంబాయి తీరమున అడుగుబెట్టిన ప్రదేశమున స్థాపకార్థమై పెద్దకట్టడమొక్కటి చూచుట కాశ్చర్యం కల్గించునట్లు నిర్మించబడినది. కాని ఈ కట్టడములోపల భారతదేశ గౌరవ, సంస్కారముల ప్రతీకమేదియూ నిర్మింపబడలేదు. అందు చూడదు అర్ధవర్తులాకారపు కౌమానులుగలవు (archways)

● తరువాత 7.వ పేజీలో

ప్రజాపార్టీలో ముసలం?

ప్రకాశంగారి ప్రజాపార్టీలో ముసలం బయలుదేరింది. తమిళనాడులోని ప్రజాపార్టీ సభ్యులలో మెజారిటీ పార్టీ నుండి బయటబడి "స్వేచ్ఛా" ప్రత్యేకగ్రూపుగా తేర్పాటయినారు. ఆంధ్రాలో కొన్నిచోట్ల మద్రాసు ప్రజాపార్టీసభ్యులు అసమ్మతి లేవురు. అసెంబ్లీలోని యితరులు బాధపడుచుంటారు.

సీరంగా, ప్రకాశంగారు కమ్యూనిస్టులతోకలిసిపోవటం యిష్టంలేని, మరికొందరు సభ్యులు సభ్యులు అనేకోరకలతో ఆలోచిస్తున్నారట!

ఇట్లుండగా స్టేట్ కాంగ్రెస్ పార్టీకైన ప్రజాపార్టీ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి నూర్జహాం రాజుగారుకూడా తమ కార్యదర్శిత్వానికి రాజీనామా యిచ్చినట్లు పత్రికలవార్తావల్ల తెలుస్తున్నది.

ఈవిధంగా ప్రకాశంగారు నిర్మించిన ప్రజాపార్టీ 'పేకలమేడ' అయిపోతూన్నది. అందుకనే కమ్యూనిస్టులుకూడా 'ప్రజాపార్టీని ఒకవ్యక్తిత్వంగల రాజకీయపార్టీగా గాక, తమతోకలసివచ్చే తోటిప్రయాణీకునిక్రింద జమకట్టేరారు! (మా. పి. సి. జోషీగారి ఇండియాటుడే ఏప్రిల్ సంచిక ఎడి టోరియల్)

బొంబాయి ప్రజల అసంతృప్తి

(3. వ పేజీతరువ

మరఠీటనందు విశ్వాసములేని మొరార్జీ గాడ్గిల్ విగ్రహారాధనయందలి విశ్వాసమూలేమి నచ్చినవిగాదు. ఇది తెలిసికొనియే మూడావారుగ గాడ్గిల్ మొరార్జీ ప్రధానమంత్రికోటి మాటన మంత్రివర్గ అధికారాలను చప్పించియుండెను. ఎప్పుడుగాని తనఅభిప్రాయమును నెహ్రూగారు గాడ్గిల్ గారికి తెలిపియుండలేదు. తెలిపియే యుండినచో, పాతన్నేహితులను కేశవరావు దేశేకి ప్రతినిధులుగ పూనానగరమునుండి పార్లమెంటు స్థానానికి నిలబడియుండదు. బొంబాయి అసెంబ్లీకి నిలబడియుండినచో బొంబాయికి ముఖ్యమంత్రియైయుండెడివాడు. అనేకులు సంకోచించియుండెడివారు; గాడ్గిల్ కేవి కేంద్రమంత్రివర్గం వర్జిమునువాదమును ఎవరును సాగించరు.

గాడ్గిలు ధనవంతుడుగాడు. కాని దేశసేవా భిలాషవల్ల చెన్నికలలో పార్లమెంటుకైనిలవబడి గెలిచెను. ఇక అధికసంఖ్యాకులైన కాంగ్రెసు పక్షములోనుండి వారుడిని నిగ్రహ సుగ్రహములలోఅడి ఎప్పుడో ఉపన్యాసము సేయుటానికై గాడ్గిల్ ఢిల్లీలో తెయుండవల్సిలేదు. పూనాలోనుండి శ్లీ ద సవృత్తి నిసాగించుదురు. కుటుంబపోషణము గాడింయకొనుచు, ఆ పదవిదూ ఢిల్లీకి వెర్ళుయుండవచ్చునని గాడ్గిల్ కు అనేకులు సలహాలొసగిరారు. ఆ సలహాలు ఆతడు ఇప్పటివరకు నిరాకరించలేదు.

మంత్రివర్గములో గుజరాతి నొక్కరైనను చేర్చుకొనందున, దేశభక్తి తమ ప్రత్యేకలక్షణమనితలంచుకొను గుజరాతీలు కొందరు నెహ్రూ మంత్రివర్గమునెడల ఎక్కువ విశ్వాసము చూపజాలకున్నారు. వారివ్యాపారము ఎట్లుండునోయని వారు విచారించుచున్నారు.

ప్రత్యుత్తర స్థానింగు, సదీ విధానాలను మంత్రి గుల్జారీలాల్ నందాగారు పార్లమెంటుకు గుజరాతునుండి యెన్నుకొనబడినవారే. కాని వారు, ఆయన మహారాష్ట్రాంతీయుడు. ఆయన స్వభావ సింధీ; గుజరాతీ కాదు. నందా గారు పాకిస్తానునుండి తరలివచ్చినవారుగా అహమ్మదాబాదునందువచ్చి అక్కడనే నివాసమేర్పరచుకొని గాంధిమహాత్మునిచే, సర్దారు వల్లభాయి ప్రోపున అక్కడి కార్మికసంఘములకు నాయకుడయ్యెను గుజరాతీభాషనునేర్చుకొని, మహారాష్ట్రములోని రత్నగిరిజిల్లానుండి అహమ్మదాబాదుకువచ్చి ప్రధానమంత్రి పదవియందలి ఆశావహులనంకుండి వే. వి మహ్ల్లకులలోనే, నందాగారును ప్రాంతీయతనుబట్టి కాని మహ్లంతరమునుగాని నందానుగాని గుజరాతీగ గుజరాతీలు పరిగణింపరు.

ఎంతోకాలమునుండి మంత్రిగనుండిన గాడ్గిల్ గారు కేంద్రమంత్రివర్గమును వదలుటకు తమ నీతివచ్చినది మహారాష్ట్రులు కొందరు ఆశాభగ్నులైయున్నారు. బొంబాయి ముఖ్యమంత్రిపదవి. అధికసంఖ్యాకులగు మహారాష్ట్రులలో నొక్కరికిని లభించలేదాయెను, గాడ్గిల్ దూరదృష్టిలో ఢిల్లీకంటెమాడక ఇటీవల యెన్నికలలో అసెంబ్లీకి నిలబడిన యెంతోవారుగ నుండెడిదిగదాయని మహారాష్ట్రులు కొందరు తలంచరు.

పరిస్థితులున్నవి. బొంబాయిరాష్ట్రమున ప్రజలకు కాంగ్రెసునందు అభిమానముపోలేదు. కాంగ్రెసుకు మెజారిటీనిచ్చిన మహారాష్ట్రీయులు యిప్పట్లో లభించదనియు బొంబాయి రాష్ట్రీయులకు తెలియును. అందుచేతనే, రాజ్యాంగవిధానమునెడలను బొంబాయివాసులకు నమ్మకముగలదు. అయినను పరిపాలన సౌకర్యతమునందును, ప్రజలను రంజకత్వమువైపు వచ్చుటయీ క్రమమునందునను గాని, ప్రజలు అభిమానము మీద ఎంతకాలము ఆధారపడియుండగలరో చూడవలసియున్నది.

ప్రస్తుతముమాత్రం, నెహ్రూగారి "నాట్య"మందలకి నాయకుడుగ నున్నాడను అభిప్రాయము నాటుకొనినది. కాని నెహ్రూమహానాయకుడు మరొకరు కన్పించరు.



మహాత్రిఫలాది
తైలము
రక్తపోటు,
నిద్రాభంగము - అరోచకము,
మనోదౌర్బల్యములకు
★
కల్యాణాశ్రమము
నెల్లూరు.

లఘువిమర్శలు ★ ★ ★

ముస్లింరాజ్యాల నాయకత్వానికి పాకిస్థాన్ ప్రాకులాట!

పాకిస్థాన్‌లో యీ మధ్య అఖిలప్రపంచ ముస్లిం మహాసభ ఒకటి జరిగింది. 10 ముస్లిం దేశాలనుంచి ప్రతినిధులు వచ్చారు. అవిభక్త భారతంలో జిన్నాకు కుడిభుజంగా పనిచేసిన ముస్లింలీగర్ నవాబ్ ఖలిక్జమాన్ అధ్యక్షత వహించారు.

ఆ సభాసందర్భాన జరిగిన ప్రదర్శనాలు చూస్తే - ముస్లింరాజ్యాలలోనూ రెండుమూడు అన్నట్లుగా చీలిపోయినవి. అల్జీరియాపై ఆరబ్‌లీగ్ మౌనము యీ కొత్తలీగ్ ధ్వజమెత్తుతూన్నది అంటే అర్థంఅవుతున్నదా? అంటే ముస్లింరాజ్యాల నాయకత్వానికై పాకిస్థాన్ పడుతూన్న పాట్లలో ఇదొకభాగం అన్నమాట! ఈసభకు ప్రభుత్వేతరరంగు యివ్వాలనే ఆలోచనతో పాక్ మంత్రులెవ్వరూ హాజరుకాలేదట. అంతేగాని అసలు సభాస్థలి నవ్వినట్లే!

ఉదారతా? అసమర్థతా?

వివిధరకాల పరిశ్రమలలో ఉత్పత్తి పెరుగుదలకు, మన్నికయిన స్టాండర్డువస్తువుల ఉత్పత్తికి అవసరమైన, ఇతరమైనా పారిశ్రామికాభివృద్ధి అభ్యున్నతులకు సలహాలివ్వటానికి కేంద్ర పారిశ్రామిక డెవలప్‌మెంట్ కౌన్సిల్‌ను నియమించారు. దీనిలో పారిశ్రామిక యజమానులు, కార్మిక ప్రతినిధులు, వినియోగదారులు, ప్రభుత్వ ప్రతినిధులు అంతా వున్నారు. కార్మికులతరఫున ప్రతినిధుల జాబితా కోరినప్పుడు తన కార్యక్రమంతో సహకరించకపోగా, భగ్నపరచటే ధ్యేయంగా పెట్టుకొన్న కమ్యూనిస్టులకుగూడ ప్రాతినిధ్య మివ్వటం ప్రభుత్వ అసమర్థతను చాటుతుంది గాని, వుదారతను వెల్లడించదు!

ఇలాంటి కీలకస్థానాలలో ప్రభుత్వ వ్యతిరేకులను, ప్రజాతంత్ర వ్యతిరేకులను కూచోబెట్టటం అంటే పామును పాలుపోసి పెంచటమేనని నెహ్రూప్రభుత్వం యింకటనైనా గ్రహించటం మంచిది!

బస్సురూట్లు సంస్కరణ

గత పదేండ్ల పరిపాలనలో రోడ్డురవాణా వ్యవహారంలో కాంగ్రెసుకు అప్రతిష్ఠగల్గించి, ప్రజల కష్టాలు పెంచిన రోడ్డుట్రాఫిక్ బోర్డు బస్ రూట్సు విషయంలో రాజాజీ ప్రభుత్వం ముఖ్యసవరణలు తెచ్చి, నిష్పాక్షికతను, ప్రజాశ్రేయోభిలాషను ప్రకటించుకున్నది.

రోడ్డుట్రాఫిక్ బోర్డులలో అనధికారులకు సభ్యత్వం ఇవ్వటంవల్ల కల్గుఅవస్థలేమిటో ప్రత్యక్షంగా పదేండ్లు చవిచూచాం; కావున నే ఆ విధానాన్ని అంతమందించారు అనధికార సభ్యత్వాలు రద్దుచేయుటద్వారా!

ఇక ఇకే సంయుతమైన అధికారులు కేవలం నింపుకోటానికి వీలులేకుండా చురుకుగా బస్సురూట్సు గ్రాంటుచేయవలెనని ఆదేశించారు. దీనివల్ల బస్సులలో ప్రయాణీకులరద్దీ, ఓవర్‌లోడు తొలగుతుందని ఆశించగలం. కాని అధికారులు సాల్పూర్ణముగ నిష్పక్షపాతబుద్ధితో ప్రవర్తించగలరా? ప్రభుత్వమునకు చెల్లించవలసిన ఫీజులు - టాక్సులు చెల్లించేట్లయితే బస్సు, లారీరవాణా వ్యాపారము చేయుటకు ప్రతివానికీ స్వేచ్ఛవుండాలి. అలాచేస్తే యీ ఒక్క విషయంలోనైనా అధికారుల పక్షపా

ఠము, లంచగొండితనము నివారింపబడగలదు. అంతేకన్నా యీ క్రమమార్గం అసలు లమ్మరూట్సును, రోడ్డురవాణా పరిశ్రమను జాతీయం చేయుటం. అలాచేస్తే ప్రభుత్వానికి అధికాదాయముగూడ లభించగలదు. రోడ్డురవాణా పరిశ్రమలో మరచటి సంస్కరణగానైనా పరిశ్రమను జాతీయంచేసే విషయం ప్రభుత్వము ఆలోచించవలెను.

స్వరాజ్యయోధులకు భూదానం

రాజకీయబాధితులకు భూమి నివ్వటం ఆహ్వానించదగు సంస్కరణ కాగలదు. నైజాంలో, విమక్ జాంలో కమ్యూనిస్టు ప్రభుత్వంగూడ తమకేశ స్వతంత్రపోరాటాలలో పాల్గొన్న వారికి భూదానం చేశారు. చేస్తున్నారు. కావున రాజకీయ బాధితులకు భూదానాన్ని పొందం నిల్పివేయక, స్వరాజ్య యోధులైన రాజకీయబాధితులకు భూదానం చేసేవిషయంలో రాజాజీప్రభుత్వం విచక్షణాయుతంగా మనసు మార్చుకోవాలని కోరుచున్నాము. భూదానమునకు అర్హులైన, పేదవారగు రాజకీయబాధితులకే భూదానం జరుగవలెననటంలో రాజాజీతో మేము యేకీభవిస్తున్నాము. మరియు ధనికులై, అనర్హులైనవారు పొందినభూములను తిరిగి లాక్కోటానికి, తిరస్కరింపబడిన అర్హులైనవారి కేసులు పునరాలోచించుటకుగూడ తక్షణచర్యలు గైకొనదగునని మేము సూచిస్తున్నాం.

మంత్రిలపర్యటనలు

మళ్ళీ మంత్రిల పర్యటనలు జాస్తవుతున్నాయి. ఎందుకువస్తున్నారో, ఎందుకువెళ్తున్నారో యెవ్వరికీ తెలియదు. గతంలో యీ అర్థరహిత పర్యటనలే మంత్రిలను అల్లరిపాలు చేశాయి. గతంనేర్పిన గుణపాఠాన్ని కొత్త మంత్రిలు యింకనూ నేర్చుకోకపోవటం విచారకరం.

అన్నీ తెలిసిన రాజాజీయైన వెంటనే ఆలోచించుకొని, మంత్రిల టూరు ప్రోగ్రాములు తగ్గించవలెను, అత్యవసర సందర్భాలలో మాత్రమే మంత్రిలు పర్యటించుట అంగీకరించదగును. మంత్రిల పర్యటనలు వారికి హితులైనవారి వ్యక్తిగత ప్రయోజనాలకు, ప్రజాధనాన్ని వినియోగించబడుటకు వీలులేకుండా పూర్తి కార్యక్రమాన్ని కూడ ముందుగనే ప్రకటిస్తూ, సలహాపూర్వకంగా కొత్తమంత్రిలు కాలక్షేపించదగును. సత్పరిపాలన, సత్సాంప్రదాయములకై జరిగే యిలాంటిచర్య అవసరమెంతో కాగలదు.

అభివృద్ధినిరోధకుల మిలాఖత్!

పార్లమెంట్‌లో రామచంద్రారెడ్డిగారి స్వతంత్రాభ్యుదయసంఘంవారు శ్యాంప్రసాద్ ముఖర్జీ జనసంఘంతో కొంతకాలమే చేర్పరచిరి. రామచంద్రారెడ్డిగారిపార్టీలో తమిళనాడు తులకత్వవాదులు (T. N. T.), అటువంటి మరికొందరు మాజీ జస్టిసిస్టులు వున్నారు. శ్యాంప్రసాద్ జనసంఘంలో నవసంఘానికి దూరమైన జనంవున్నారు. కొందరు

కొరత 4 వ కాలంలో

★ నా ఉత్తరదేశయాత్ర ★

(2 వ పేజీ కొరవ)

వాటిలో భగవద్గీతబోధించిన ఘట్టము - రథముపై నుండి యుద్ధమును, అర్జుని సారథి యగు శ్రీకృష్ణుని; రెండవదానిలో ఉపనిషత్తునందు చెప్పబడిన సంక్షామాపరుగు

"ఆత్మానం రథినంవిద్ధి
శరీరం రథమేవతు,
బుద్ధింతు సారథింవిద్ధి
మనఃప్రగ్రహమేవచ."
1—3—3

ఇంద్రియాణి హయానాహుః
విషయాంస్తే షుగోచరాన్
ఆత్మేంద్రియ మనోయుక్తం
భోక్తేత్యాహుర్మనీషిణః
1—4—3

రథమును దానిననుసరించిన రథోపకరణములు, మూడవదానియందు ప్రత్యేక దైవముగు ఆదిత్యుని మూర్తిని (ఏకచక్రరథము - సప్తవర్ణోపేత హయములు) వీటిని కళ శిల్పములందు ప్రతిష్ఠించిన, భారతీయమైన సంస్కార మెవ్వరికైనను స్ఫురించును. ఈ త్రిరథశిల్పములు మన దేశసంస్కార ప్రతీకములుగా సుస్థిరముగా నుండునని ఈ పత్రికాముఖమున విన్నపము.

మహాలక్ష్మిమందిరము తప్పక చూడదగిన దేవాలయము బిర్లావారిచే కట్టబడినది. "తాజ్ మహల్" ఫోటోలు చూచి, సేవించి, ఆనందింపవలసినవే. కాని ధనవ్యయమునకు సిద్ధపడవలయును. యిది మరీ మనల రెత్తభోజనాది భవనము

ఢిల్లీ

అసలుపేరుమను దేహలీ అనగా ముఖద్వారము. దేశముఖమునకు పేరు. వాడుకలో నామరూపలవముచెంది. ఢిల్లీగా వ్యవహరింపబడుచున్నది. భారతదేశ కేంద్రము (పురాతన, నూతన ఢిల్లీల)పట్టణ యుగ్మసమ్మేళనము నూతనపట్టణము ప్రభుత్వకేంద్రనిలయముల పట్టణముల తో భరి పోల్చుటగాని. నగరనిర్మాణము సౌందర్య పూర్ణరాశి. పురముకర్తిలాకారముగ నిర్మింపబడినది. రహదారులు, పెద్ద పెద్దవిగను, చాలాదారి వృక్షశ్రేణులతో కూడియుండును. "Kings way" రాజమార్గము 5, 6 మైళ్ళ పొడవుగ నుండును. తూర్పున యమునానది, పడమర ఆరావళీపర్వతపంక్తి యున్నవి.

ఆ రాజమార్గమున విజయస్తంభాల పెద్దవల్ప ఇచ్చున్నది, అందు కొలనులు గలవు. ఈ ఉద్యానవనాల్లో 'భారతదేవాలయ'యను పెద్ద గరుడ నిర్మింపబడినది. పురవర్ణనము కవులపాయ్యి. ఈ నగరమున దర్శనీయములు:-

(1) జంతర్ మంతర్ (2) రాజఘాట్ (3) శాసనసభాది భవనములు (4) రాష్ట్రపతి భవనము (5) బిర్లాగారిచేత నిర్మించిన లక్ష్మీనారాయణ మందిరము, ఇవి ముఖ్యమైనవి.

లఘువిమర్శలు

[2 వ కాలం కొరవ]

దొంగలు! అందుకనే ఇద్దరకు పొత్తుకలిసింది! అభివృద్ధి నిరోధకవర్గాలు, శక్తులు అన్నీ యేకమౌతున్నాయి! కాలచక్రం వెనుకకుత్రిప్పదలచుకొనేటి యీ అభివృద్ధి నిరోధకవర్గాల కూటములు ప్రయోజనమింకా యేమిటో చూడాల్సిందే!

కమ్యూనిస్టుప్రమాదాన్ని తుపాకులతో రణరంగంలోగాక, ఆర్థిక వ్యవసాయరంగాలలో మంచి ప్రజారంజక కార్యక్రమాలతోనే ఎదుర్కోగలం. అంతేగాని యింకా పాతకాలపు భావాలను అంటుకునివుంటే, ఆర్థికవాదాన్ని కోరితెచ్చుకోవటమే అవుతుంది.

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు
అద్భుతమైన శాస్త్రోక్తమగు
తలనూనె



ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును ప్రాణరంజకము
ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు
మీ సహవాసుల ఆనందము నొందుడు.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.
AGTS:-Anglo-Indian Drug & Chemical Co, BOMBAY

చిత్రజగత్ : : : :

ప్రశ్నోత్తరావళి

అన్ని ప్రశ్నలు సినీ ఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యార్ రోడ్డు మద్రాసు 17 అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్ర పరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను.

—సం. జ. రై

ఏ. వెంకటప్పయ్య — దొరవారిసత్రం

ప్ర: అంజలీదేవిని సినిమాల్లో కాక, ఇంటి దగ్గర కాని, ఊళ్లో కాని చూశారా? ఆమె ఎల్లా వుంటుంది?

జ: ఎర్రగా బుర్రగా లావుగ్గా - నిండుగా నవ్వుతూ, చక్కగా వుంటుంది.

◆ ◆ ◆

యం. అనంతనారాయణరావు — నెల్లూరు

ప్ర: మల్లార్ గారూ! మనలో మన మాట. 'పెళ్లిచేసిచూడు' చిత్రంలో అమ్మడు రమణలకంటె - రాజా సావిత్రిలకుముందు పెళ్లి అయిందిగదా, మరి అమ్మడు రమణలకు బిడ్డ పుట్టడముగాని, రాజు సావిత్రిలకు పిల్లలు కలగకపోవడానికి కారణం యేమిటంటారు? నిజం చెప్పాలిసుమా?

జ: వెనామ ఇదే 'పాయింటే' ముందు పెళ్లి చేసుకున్నారు కాబట్టి వాళ్లకే ముందు పిల్లలు పుట్టరాదా. అందుచేత రాజు, సావిత్రిలను; మెడికల్ ఎగ్జామినేషన్ కోసం డెక్కన్ హాస్పిటల్ దగ్గరికి, దయచేసి మీరు తీసుకవెళ్లి పుణ్యంకట్టుకోండి.

◆ ◆ ◆

యస్. పురుషోత్తం — లింగరాయకొండ

ప్ర: 'హిందీ పాతాళభైరవి' ఏమీ బాగాలేదని వుత్తరాది పత్రికలు ఘాటుగావిమర్శించాయి. కెమెరా పనితనంచాలా పూర్ గా వుందని పేర్కొన్నాయి. వుత్తరాది పత్రికలు ప్రకటించిన అభిప్రాయంచూస్తే ఆ చిత్రం ఎంతో చెత్తగావుంటుంది. కాని వుత్తరాది ప్రేక్షకులు ఆ చిత్రాన్ని బాగాచూస్తోన్నారు. అక్కడ ఆప్పుడు విడుదలైన కొన్ని హిందీ చిత్రాలకంటే దీనికే ప్రేక్షకుల అభిమానంబాగా లభించినట్లూ జామిరుద్దీన్ కూడా వుత్తరంరాశారు. వుత్తరాది పత్రికలు అల్లారాయడానికి కారణం యేమిటండీ?

జ: హిందీ పాతాళభైరవిని నేను చూడలేదు. కొంచం హడావిడిగాతీసి వుండడంవల్ల కొన్ని చిన్నలోపాలు వుంటేవుండవచ్చు. చాలా హిందీ చిత్రాల్లాగే దీని కథకూడా అర్థంలేనిదే అయినా 'గోరంతని కొండంతలుగా' చేసి రాయడాన్నిబట్టిచూస్తే - వుత్తరాదిలో, దాక్షిణాత్య చిత్రాల ప్రాబల్యాన్ని నాశనంచెయ్యాలన్న నీచ సంకల్పం, వుత్తరాది జర్నలిస్టులకి వుంటే వుందని విశ్వసించాలని వస్తోంది.

◆ ◆ ◆

వి. గోపాలరెడ్డి — భట్లకనుపూరు

ప్ర: ఒక చిత్రము ఎక్కువగా డబ్బు గడించాలంటే కారణం కథా? లేక పాటలా? నటనా? మరేమిటి?

జ: ఈమూడూ కావాలి. అందులో నృత్యాలుండాలి. చెప్పకేలుండాలి మాస్ అపీలుండాలి. లక్షణమైన సెట్టింగులుండాలి. చక్కని హాస్యముండాలి. ఫొటోగ్రఫీ బాగుండాలి. నిర్దుష్టమైన శబ్దముండాలి. ఎడిటింగ్ మంచివాడిచేచేయబడాలి. డైరక్టర మంచిపేరున్నవాడయివుండాలి. నటీనటులు ఆయాపాత్రలకి తగివుండి అర్థంచేసుకోగలిగినవాళ్లయివుండాలి. మంచి పబ్లిసిటీ చెయ్యాలి. మంచి థియేటర్ని ఎన్నుకోవాలి, ఆటువంటివి ఇంకాలో లెదున్నాయి. చిత్రం బాగా జయం పొందాలంటే పిటస్నిటియందూ మంచి శ్రద్ధ తీసుకోవాలి. నిజానికి, ఈనాటి ప్రేక్షకుల్ని తృప్తిపరచడం చాలాకష్టం.

◆ ◆ ◆

డి. వి. కృష్ణారెడ్డి — సిద్దవరం

ప్ర: భరణీ భానుమతి రచియించిన 'ప్రేమ' కథ రిలీజుకాలేదు, మాకుభానుమతి ఆమె చిత్రదర్శకత్వం ఏలాఉంటుందో మీ వూహానుసారం దినంతవరకు చెప్పండి?

జ: ఇంతవరకు మాకు అందలేదు అందిన మరుక్షణమే మీకు చెప్తాను.

◆ ◆ ◆

వి. శంకరరెడ్డి — వడ్లమోపూరు.

ప్ర: యస్. టి. రామారావు, జి. వరలక్ష్మి, పేకేటిశివరామ్ మొదలైన నటీనటులు రాయలసీమ క్షామనివారణనిధికి నాటక ప్రదర్శనాలద్వారా సేకరించిన మొత్తం ధనం ఎంత? రాయలసీమ సోదరులకు ముట్టినదెంత?

జ: గాజులు, పెన్నులు, వాచీలు, ఉంగరాలు మొదలైనవి కాక వసూలైన మొత్తం లోంచి ఖర్చులు మెడ్రాసు ప్రదర్శనములోదాన్ని ఒకలక్ష చేస్తామని రామారావు బృందం అంటోంది అక్కౌంట్స్ ఆడిట్ అయిన తర్వాత, రామారావు స్టేట్ మెంటు యిస్తాడట. వసూలైన మొత్తంఅంతా రాయలసీమ క్షామబాధిత సోదరులకే ముడుతుంది!

◆ ◆ ◆

సి. యస్. కోదండరామయ్య — నెల్లూరు.

ప్ర: భానుమతితీసిన ఆకథకి 'ప్రేమ' అని పేరు పెట్టడానికి కారణం ఏమిటండీ?

జ: ప్రేక్షకలోకాన్నంతా సమ్మోహనపరచి బాక్సాఫీసు విజయాన్ని సాధిస్తాయన్న నమ్మకంతో భానుమతి ఆపేరు పెట్టివుండొచ్చు.

◆ ◆ ◆

సన్నపురెడ్డి వెంకురెడ్డి — కోవూరు

ప్ర: సి. ఆర్ సుబ్బరామన్, రాజేశ్వరరావు, ఘంటసాల ఈ ముగ్గురిలో ఎవరు ఉత్తమ సంగీతదర్శకులు? ఎవరిపాట శ్రావ్యంగా వుండి, ప్రేక్షకుల్ని తన్మయులచేస్తుంది?

జ: వుత్తమ సంగీతదర్శకుడిగా రాజేశ్వరరావుని చెప్పుకోవచ్చు, శాస్త్రీయసంగీతాన్ని అందించి ప్రేక్షకుల్ని తన్మయం చెయ్యడంలో ముగ్గురూ సిద్ధహస్తులే.

◆ ◆ ◆

ప్ర: సి. యస్. ఆర్., శివరావు, రేలంగి — ఈ ముగ్గురిలో హాస్యరసాన్ని చక్కగా ఎవరు పోషించగలరు? ఎవరు ఎక్కువ చిత్రాల్లో నటించారు?

జ: సి. యస్. ఆర్. — ఆల్ రౌండ్ కేరక్టర్ యాక్టర్. శివరావుగారు, హాస్యరసాన్ని గరకం పట్టుపట్టిన ఆంధ్రా చార్లీ చాప్లిన్. లారెల్ హార్డీల ఏకస్వరూపి రేలంగి. హాస్యాన్ని బాగుపడ్తూ, చక్కగా పోషిస్తారు. ఎక్కువచిత్రాల్లో శివరావే నటించారు. ఇంచుమించు నలభైవుంటాయి.

◆ ◆ ◆

సి. వి. యస్. శర్మ — కావలి

ప్ర: సినిమాలలో చేరడానికి కావలసిన క్వాలిఫికేషన్స్ ఏమిటో తెలియజెయ్యండి?

జ: క్వాలిఫికేషన్స్ అసలు వుండక్కర్లేదు. నాకే చేరడానికి వీలున్నది సినిమాల్లోనే!

◆ ◆ ◆

యల్. పద్మావతీదేవి — బుచ్చిరెడ్డిపాలెం

ప్ర: లక్ష్మీరాజ్యం ప్రస్తుతం ఏచిత్రంలో నటిస్తోంది? ఆమె ఎడ్రస్ తెలియజెయ్యగలరా?

జ: స్వంతచిత్రం 'దాసి'లో నటిస్తోంది. C/o రాజ్యం పిక్చర్స్ నెం. 12. కరణం మొదలివీధి, త్యాగరాయనగర్, మద్రాస్.

◆ ◆ ◆

వై. కె. మూర్తి — సూళ్లూరుపేట

ప్ర: వాహినీవారి 'మల్లీశ్వరి'లో కథానాయకుడి తల్లిచేత 'తిండి తిప్పా' అని అనిపించారే, వ్యవహారికంలో ఎక్కడయినా. ఎంత గ్రామీణులయిన అల్లా అంటారా? "తిండీ తిప్పలు" అనటానికిబదులు అల్లా ఎందుకనిపించారండీ?

జ: 'కిటుక్'చేసి పరిశుద్ధంగావాడ్పిన 'డైలాగ్' అది. ఎంతో 'ఓవర్ లుక్' అయివుంటుంది. సంభాషణలు చెప్పించడంలో నిర్లక్ష్యం చూపడంవల్లే ఇటువంటివి జరుగుతూంటాయి సాధారణంగా.

◆ ◆ ◆

యం. అనంతనారాయణరావు — నెల్లూరు

ప్ర: మల్లీశ్వరి, లక్ష్మమ్మ, ఆడబ్రతుకు మొదలైన చిత్రాలలో నటించిన, బేబీ మల్లిక ఎడ్రస్ తెలియజెయ్యండి? ఆమెకేదో బహుమానం పంపాలనివుంది.

జ: బేబీ మల్లిక. నెం 14, దొరస్వామిరోడ్, త్యాగరాయనగర్, మెడ్రాసుకి పంపండి.

ముఖ్యవార్తలు

మంత్రులకిప్పటినుండి 'గౌరవనీయ' (ఆనరబుల్) అనే గౌరవవాచకం వాడనక్కరలేదని కేంద్రప్రభుత్వం నిర్దేశించింది.

\+ + +

హైదరాబాద్ కమ్యూనిస్టుల విడుదలకట్ల ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని స్వామి రామానందతీర్థ పార్లమెంటులో హెచ్చరించారు. "జమీన్‌రైతు" ఏనాడో హెచ్చరించింది. కంటుల్లోపోస్తేనేగాని తీర్థంగాదుగదా!

\+ + +

భారతదేశ ఆయవ్యయాలు ప్రకటించారు. కొత్తపన్నులు లేవు. పాతపన్నులు తీసివేయలేదు. 3 కోట్ల 73 లక్షల రూపాయల మిగులు.

\+ + +

పార్లమెంటులో కమ్యూనిస్టు మెంబర్లకు నెహ్రూ మంచి వాతపెట్టారు. మాస్కో మెంబర్లకోసులకు ఇండియాపరిస్థితి ఏమితెలుస్తుంది లెండి! అని అన్నారు.

\+ + +

కస్టమ్సు, పోస్టులు, పిడికిలతో పనిలేకుండా హార్వర్డస్మిత్ తో కాక పాకమువలనే నూతన పద్ధతిని భారతశాస్త్రజ్ఞులు కనిపెట్టారు. ఈ కొత్తరకం వంటపాయ్యలు త్వరలోనే అమ్మకానికిరాగల వస్తాయని భట్నాగర్ అన్నారు.

\+ + +

మధ్యప్రదేశ్ అంసెంబ్లీ సభ్యుడు శ్రీ శ్రీ మహేంద్రలాల్ చౌదరిగారి వితుగ, తన యజమాని సమాధిదగ్గరే అనువులు బాసింది వింతంతో!

\+ + +

తూర్పు నేపాల్ లో సాయుధకమ్యూనిస్టులు ఒకజైలుపై దాడిచేసి, ఖైదీలను విడుదలచేశారు. మిలిటరీతో జరిగిన సంఘర్షణలో 200 మంది పట్టుబడ్డారు. పారిపోయిన దుండగులు చుట్టు పట్ల గ్రామాలు దోస్తున్నారు.

\+ + +

ఆంధ్రజర్నలిస్టు పితామహుడు శ్రీ నేమటూరు కృష్ణారావుగారిభార్య రుక్మిణమ్మగారు 19 తేది మద్రాసులో మరణించారు.

నెల్లూరు జిల్లాబోర్డు
సెకండరీస్కూళ్ల ప్రవేశ పరీక్షలు

నెల్లూరు జిల్లాబోర్డు అధీనములోనుండు అన్ని సెకండరీ స్కూళ్లలోనూ రాబోవు (అనగా 1952—53) సంవత్సరమునకు ప్రవేశపరీక్షలు (Admission Examinations) ఈ జూన్ నెల 19, 20 తేదులలో 1, 2 ఫారములకు మాత్రమే జరుపబడును. ప్రైవేటుగా గాని, ఎలిమెంటరీ స్కూళ్లలో చదివియుండిగాని సదరు బోర్డు సెకండరీ స్కూళ్లలో ప్రవేశమునకోరు విద్యార్థులు ముందుగనే అనగా 19—6—1952 తేది ఉదయము 9 గంటల లోపుగనే ఆయా స్కూళ్లలో ప్రవేశరుసుము, అర్జికి 1.8 రూ 8/- లు రుసుము చెల్లించి, సదరు పరీక్షలకు హాజరు కావలెను.

ఈ క్రింది అంశములలో పరీక్షలు జరుపబడును:-

మొదటిఫారము : తెలుగు - లెక్కలు - సామాన్యశాస్త్రము - సాంఘికశాస్త్రము.

రెండవఫారము : తెలుగు - ఇంగ్లీషు - లెక్కలు - సామాన్యశాస్త్రము - సాంఘిక శాస్త్రము. ప్రవేశపరీక్షకుండు భిన్నమైనవారు లోగడ తాము చదువునకు సంబంధించిన రికార్డుషీట్లను దాఖలుచేయవలెను. సంవత్సరమునకేటయు ఒకే పరీక్ష జరుపబడును. కావ ప్రవేశము గోరువారు జాగ్రత్త పడవలయును.

నెల్లూరు
20—5—52

—యస్. వెంచురామానాయుడు,
జిల్లాబోర్డుప్రెసిడెంటు, నెల్లూరు

Edited, Printed and Published by N. Sree Ramamurthy, of the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.